27 . 10. 2025

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

సోమవారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 148 , పేజీలు : 12 వెల:రూ.5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper

## బీహార్ ప్రచారానికి కాంగ్రెస్ సిద్ధం...

- సోనియా, రాహుల్‌తో స్టార్ క్యాంపెయినర్ల జాబితా విడుదల
- నవంబర్ 6, 11 తేదీల్లో రెండు దశల్లో బీహార్ ఎన్నికల పోలింగ్
- 'ఇండియా' కూటమి సీఎం అభ్యర్థిగా తేజస్వి యాదవ్‌ను ప్రకటించిన విపక్షాలు



## తెలంగాణ గ్రామీణాభివృద్ధి శాఖలో

# గందరగోళం



హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 26:
ప్రాంచాయితి రాజ్ శాఖలో గందర గోళం నెలకొంది. ప్రస్తుత ఈ ఎన్సి జోగా రెడ్డి ఈనెల చివరన రిటైర్డ్ కానున్నారు. మరోసారి పదవీకాలం పొడిగించుకొనేందుకు తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నట్లు సమాచారం. జిల్లాల ఈఈ ల నుండి పెద్ద మొత్తంలో డబ్బులు వసులు చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. శాఖ సెక్రెటరీ ఈ వ్యవహారం అంత చూసి చూడనట్టు ఉంటున్నట్లు తెలుస్తోంది. సెక్రెటరీ స్థాయిలో ఎవరికీ అందుబాటులో ఉండకపోవడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. పిఆర్ డిపార్ట్మెంట్ లో ఉద్యోగుల పరిస్థితి అత్యంత గందరగోళంగా ఉందట. ముఖ్య మంత్రి చొరవ తీసుకోని తక్షణమే బదిలీ చేయాలనీ ఉద్యోగులు కోరుతున్నారు.సమస్యలు చెప్పడానికి వచ్చిన మహిళ ఉద్యోగుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నట్లు సమాచారం. శాఖ బాధ్యతలు తనకు ఇష్టం లేకున్నా చూడాల్సి వస్తున్నట్లు అయన సన్నిహితుల వద్ద సెక్రెటరి వాపోపోతున్నట్లు తెలుస్తోంది. గతంలో లోకేష్ కుమార్ సెక్రెటరిగా ఉన్న సమయంలో డిపార్ట్మెంట్ లో అద్భుతమైన ప్రగతి ఉందని అభిప్రాయం ఉంది.ఇక పంచాయితీ రాజ్ శాఖ పరిధిలోనే ఉన్న మరో శాఖ రురల్ డెవలప్మెంట్ ఈ ఎన్సీ కృపాకర్ రెడ్డి గత పదమూడేళ్లుగా అక్కడే ఉంటున్నారు. శాఖ లో చాల మంది సీనియర్ లు ఉండగా కేవలం కృపాకర్ రెడ్డి ముఖ్య మంత్రి సామజిక వర్గం కావడం తో మల్లి పదవి కాలం ఇంకో ఏడాది పొడిగించుకున్నారు. దీనివల్ల చాల మంది ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పేరుకు ఈ ఎన్సీ అయిన మంత్రికంటే ఎక్కువగా ఆయనదే హావ నడుస్తున్నట్లు ప్రచారం సాగుతొంది.హ్యాం ప్రాజెక్టు పరిస్థితి ఎక్కడ వేసిన గొంగడి లాగే ఉంది. మంత్రికి పట్టించుకొనే తీరిక లేదు. దింతో అటు పంచాయితీ రాజ్ ఇటు ఆర్ డబ్ల్యూఎస్ డిపార్ట్మెంట్ లు గందర గోళంలో పడ్డాయి. ఎక్టెన్షన్ పేరిట మంత్రికి డబ్బులు ఇవ్వాలని జోగా రెడ్డి నేరుగా ఈఈ లకు జిల్లాల నుండి డబ్బులు పంపాలని ఒత్తిడి తెస్తున్నారట.



## ఐఏఎస్ ల పనితీరుపై

# ప్రజల అసంతృప్తి

హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 26:
తెలంగాణ లో ఐఏఎస్ అధికారుల తీరుపై రోజు రోజు ప్రజల్లో నమ్మకం సన్నగిల్లుతుంది. తాజాగా సీనియర్ ఐఏఎస్ రిజ్వి అంశం తరువాత మరికొంత మంది ఉన్నత అధికారుల తీరుపై విమర్శలు వస్తున్నాయి. ఒక్క రిజ్వి ఎపిసోడ్ లోనే దాదాపు రెండు వందల కోట్ల గోల్ మాల్ జరిగినట్లు తెలుస్తుంది. ఇలాంటి ఐఏఎస్ లు ఇంకా తొమ్మిది మంది ఉన్నట్లు సమాచారం. ఫైళ్లు సరిగా చూడని అధికారులు మాణిక్ రాజ్, శ్రీనివాస రాజ్ ( ఈయన రిటైర్డ్ అయ్యి ఏడాది అవుతుంది) ఒక్క ఆఫీసర్ ను కలవరు. ఒక్క రివ్యూ చేయరు.ఇక మరో ఆఫీసర్ ఇలంబర్తి దాదాపు వెయ్యి ఫైళ్లు పెండింగ్ లో పెట్టి కాలయాపన చేస్తున్నారు. ఐఏఎస్ శ్రీధర్ పరిస్థితి ఇలాగె ఉంది. పిఆర్ డిపార్ట్మెంట్ లో ఇదే తంతు. నదీమ్ అహ్మద్ పరిస్థితి అలాగే ఉంది. ఇక అత్యంత దారుణంగా సర్ఫా రాజ్ వ్యవహార శైలి ఉందంటున్నారు. మరో సీనియర్ ఆఫీసర్ జయేష్ రంజన్ కూడా అంతే ఎవరిని కలవడు. మరో ఆఫీసర్ బుద్ధ ప్రకాష్ కూడా తన శాఖలో ఇలాగె వ్యవహరిస్తున్నారు. ఇక పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సెక్రెటరి వ్యవహార శైలి కూడా దారుణంగా ఉందన్న ప్రచారం ఉంది. వాటర్ వర్క్స్ ఎండి అశోక్ రెడ్డి అడ్మినిస్ట్రేషన్ వదిలేసి భారీగా ఆస్తులు కూడా బెట్టే పనిలో ఉన్నారట. టూరిజం అండ్ మైన్స్ బాధ్యతలు చూసే వాళ్ళురి క్రాంతి కూడా ఇదే కోవలో ఉన్నారు. మరో ఐఏఎస్ ముషారఫ్ అలీ కూడా ఎవరిని కలవరు.ఇక ప్రజలతో నిత్యం సంబంధాలు కలిగి ఉండి ఎక్కడ సమస్య వచ్చిన వెంటనే స్పందించే ఐఏఎస్ లు గా లోకేష్ కుమార్, వికాస్ రాజ్, శ్రీదేవి, సందీప్ కుమార్ సుల్తానియా , దాన కిషోర్, రాహుల్ బొజ్జ, మహేష్ దత్ ఎక్కా, హరిత, శేషాద్రి, దేవసేన, సృజన లాంటి ఆఫీసర్లకు ప్రజల్లో మంచి అభిప్రాయం ఉంది.

## కురుమూర్తి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న మంత్రి వాకిటి శ్రీహరి



కురుమూర్తి వెలుతురు అక్టోబర్ 26:
కురుమూర్తి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి వాకిటి శ్రీహరి అమరచింత మండల కేంద్రం నుండి లాంచనంగా స్వామి వారికి పట్టువస్త్రాలను ఆలయ కమిటీకి అప్పగించారు అనంతరం ఆత్మకూరు మండలంలోని బ్యాంకులో స్వామివారి ఆభరణాలను తీసుకొని ఆత్మకూరు పట్టణం నుండి ఊరేగింపుగా తీసుకొని వెళ్లి అమ్మాపూర్ గ్రామంలో ముక్కెర వంశీయులు రామ్ భూపాల్ దొరకు అందజేస్తారు ఆదివారం రోజున సాయంత్రం వస్త్రాలను, ఆభరణాలను స్వామి వారికి అలంకరిస్తారు ఈ కార్యక్రమంలో దేవరకద్ర ఏమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు అరవింద్ రెడ్డి, నాగరాజు గౌడ్ తదితర నేతలు పాల్గొన్నారు.

చిత్ర మాలిక 2 వ పేజీ లో

## ఇందిరమ్మ ఇండ్ల చెల్లింపుల్లో

# స్వల్ప మార్పులు

### మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 26:
ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్దిదారులకు నాలుగు విడతలుగా అందచేస్తున్న బిల్లుల చెల్లింపుల ప్రక్రియలో ప్రభుత్వం స్వల్ప మార్పులు చేసినట్లు గృహ నిర్మాణ శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద 90 పని దినాలు, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం (ఐహెచ్ హెచ్ ఎల్ ) పనులను చేసుకోడానికి కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చినందున ఈ మార్పు అనివార్యమైందని ఆయన తెలిపారు. కేవలం చెల్లింపుల .

## జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికతో

# బీఆర్ఎస్ కథ పరిసమాప్తం

- బీఆర్ఎస్ అవినీతి అహంకారం తరిమి కొట్టాలి
- తెలంగాణ భవిష్యత్ ను నిర్దేశించే ఉప ఎన్నికలో చారిత్రక తీర్పు ఇవ్వాలి
- మినీ ఇండియా హైదరాబాద్ అబివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి విజనరీగా పని చేస్తున్నారు
- వెంగళరావు నగర్ డివిజన్ ప్రచారంలో మంత్రి తుమ్మల



# గోమాత మత విశ్వాసం కానే కాదు...

- ఇస్లాంలోనూ కొందరు మతపెద్దలు గోవును పక్కనపెట్టుకుని నమాజ్ చేసిన ద్రుశ్యాలు చూసిన
- గోసంతితోనే పర్యావరణ, ప్రక్రుతికి రక్ష
- ప్రపంచమంతా "కౌ-బేస్డ్ ఆర్గానిక్ ఫార్మింగ్"పై ద్రుష్టి
- గోమాత సేవలను పాఠ్యాంశాల్లో చేర్చాలి
- గోవును కాపాడితే ప్రకృతిని కాపాడినట్టే
- ప్రకృతిని కాపాడితే మన భవిష్యత్తును కాపాడినట్లే
- గోమాతను కాపాడడం ౧ మన అందరి పవిత్ర బాధ్యత!
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యలు

### "గోసేవా తెలంగాణ" విభాగం నిర్వహించిన రాష్ట్రస్థాయి పరీక్షల్లో విజేతలకు బహుమతులు అందించిన కేంద్ర మంత్రి





హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 26:
గోసంతతిని కాపాడుకోవడం మత విశ్వాసం కానేకాదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. గోవును కాపాడితే ప్రకృతిని కాపాడినట్లేనని, ప్రకృతిని కాపాడితే మన భవిష్యత్తును కాపాడినట్లేనని చెప్పారు. ఇది సైన్స్ అంగీకరించిన వాస్తవాలని తెలిపారు. ఇస్లాంలోనూ కొందరు మతపెద్దలు గోవును పక్కన పెట్టుకుని నమాజ్ చేసిన ద్రుశ్యాలను తాను చూశానని అన్నారు. ఆదివారం రోజున హైదరాబాద్ లోని నారాయణగూడ కేఎంఐటీ ఇంజనీరింగ్ కాలేజీలు తెలంగాణ గో సేవా విభాగం ఆధ్వర్యంలో "గోవు పర్యావరణ పరిరక్షణలో శాస్త్రీయ విజానం"పై ఆదివారం రాష్ట్రస్థాయి పరీక్షలు నిర్వహించారు. విజేతలకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ ఏమన్నారంటే
తెలంగాణ ప్రాంత గో సేవా విభాగం ఆధ్వర్యంలో "గోవు పర్యావరణ పరిరక్షణలో శాస్త్రీయ విజానం"పై విద్యార్థులకు అవగాహన పెంపొందించేందుకు ఇంతటి మహత్తరమైన కార్యక్రమాలను నిర్వహిస్తున్న "గోసేవా తెలంగాణ" విభాగం వారికి ( ప్రాంత ప్రముఖ్ ఎం.వి.నివాస్, ప్రశిక్షణ ప్రముఖ్ డాక్టర్ గుమ్మడివెల్లి శ్రీనివాస్) అభినందనలు.
ఈరోజు(అక్టోబర్ 26న) రాష్ట్రస్థాయి పరీక్షల్లో

## దొంగలతో పోరాడిన డీసీపీ చైతన్య ధైర్యం అమోఘం

- దొంగలను పట్టుకునే క్రమంలో గాయపడిన డీసీపీ చైతన్యకుమార్
- యశోదా ఆసుపత్రిలో డీసీపీని పరామర్శించిన డీజీపీ శివధర్‌రెడ్డి
- డీసీపీ ఆరోగ్యం నిలకడగా ఉందని వెల్లడి
- చైతన్యకుమార్, గన్‌మ్యాన్ ధైర్యసాహసాలను కొనియాడిన డీజీపీ శివధర్‌రెడ్డి
- కత్తితో దాడి చేసిన దొంగపై ఆత్మరక్షణ కోసం కాల్పులు
- గాయపడిన దొంగ ఒమర్ అన్సారీకి కూడా చికిత్స



## జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికతో

# బీఆర్ఎస్ కథ పరిసమాప్తం

**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 26:**
తెలంగాణ భవిష్యత్ ను నిర్దేశించే జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికలో చారిత్రక తీర్పు ఇవ్వాలని జూబ్లీ హిల్స్ ఓటర్లకు మంత్రి తుమ్మల విజ్ఞప్తి చేశారు. ఆదివారం నాడు వెంగళరావు నగర్ డివిజన్ మధురా నగర్ లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ పదేళ్ల బీ.ఆర్.ఎస్ పాలనలో హైదరాబాద్ లో విధ్వంసం జరిగిందని, అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో పరాజయం పాలైన బీ.ఆర్.ఎస్ ఉప ఎన్నికలో చేసే కుయుక్తులు తిప్పి కొట్టాలని మంత్రి తుమ్మల పేర్కొన్నారు.మినీ ఇండియా లాంటి హైదరాబాద్ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి విజనరీ గా పని చేస్తున్నారని ఉప ఎన్నికలో జూబ్లీ హిల్స్ ఓటర్లు సీఎం రేవంత్ రెడ్డి కి మద్దతుగా నిలవాలనీ మంత్రి తుమ్మల కోరారు. నియోజకవర్గంలో స్థానికుడిగా, ప్రజా సమస్యలపై పూర్తి అవగాహన ఉన్న నవీన్ యాదవ్‌ను గెలిపించడం ద్వారా జుబ్లీహిల్స్‌ను మరింత అభివృద్ధి చేసుకోవచ్చని మంత్రి తుమ్మల తెలిపారు. కాంగ్రెస్ అభ్యర్థి వి. నవీన్ యాదవ్ మాట్లాడుతూ... స్థానిక సమస్యలు మాధుర నగర్ కాలనీలోని మౌలిక వసతుల లోపాలను, డ్రైనేజీ, తాగునీటి సమస్యలను పరిష్కరించేందుకు మొదటి ప్రాధాన్యత ఇస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు.

ఓటు అభ్యర్థన:

ప్రజలు తమ అమూల్యమైన ఓటును 'చేతి గుర్తు'కు వేసి, తనను గెలిపించాలని వినయంగా అభ్యర్థించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేత బండి రమేష్ వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ స్థానిక కాంగ్రెస్ నాయకులు, ముఖ్య కార్యకర్తలు, మహిళలు, కాలనీ వాసులు భారీ సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ అభ్యర్థికి తమ మద్దతు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కి మద్దతుగా జవహర్ నగర్ లో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న మంత్రులు వాకిటి శ్రీహరి, తుమ్మల నాగేశ్వర్ రావు



**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 26:**
ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూదహైదరాబాద్ అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి నవీన్ యాదవ్ ను మెజారిటీతో గెలిపించాలి 10 ఏళ్లు రాష్ట్రాన్ని పాలించి అడ్డగోలుగా దోచుకొని ఆర్థిక విధ్వంసం సృష్టించిన బిఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్పాలన్నారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ను 14 ముఖ్యమంత్రులు పాలిస్తే 60 వేల కోట్లు అప్పులు చేశారు....10 ఏళ్లు పాలించిన కేసీఆర్ 7.5 లక్షలకోట్ల అప్పు చేసి రాష్ట్రాన్ని అదొగతిపాలు చేశారని దుయ్యబట్టారు రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి దివాలా తీయడానికి కారణమైన బి.ఆర్.ఎస్ పార్టీని బొంద పెట్టాల్సిన అవసరం ఉంది బి.ఆర్.ఎస్ పార్టీకి చెందిన వ్యక్తి 3 సార్లు ఎమ్మెల్యే అయిన ఈ ప్రాంత అభివృద్ధికి నోచుకోలేదు ఈ ప్రాంత అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన విధానం రాష్ట్రంలో ఉన్న ప్రజల జీవన ప్రమాణాలు పెంచి,అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నారన్నారు ఇప్పటికే జూబ్లీహిల్స్ అనేక అభివృద్ధి పనులు చేపట్టారు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను గెలిపించుకుంటే మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు

## ఇందిరమ్మ ఇండ్ల చెల్లింపుల్లో

# స్వల్ప మార్పులు

షెడ్యూల్ లో మాత్రమే మార్పులు జరుగుతున్నాయి తప్పితే, లబ్ధిదారులకు మంజూరు చేసే రూ.5 లక్షల మొత్తంలో ఎలాంటి మార్పు ఉండదని మంత్రి స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో బేస్ మెంట్ వరకూ నిర్మాణం పూర్తి అయితే ఒక లక్ష రూపాయలు, రూఫ్ లెవల్ వరకు వచ్చిన తరువాత మరో లక్ష రూపాయలు విడుదల చేస్తున్నారు. అలాగే ప్రస్తుతం రూఫ్ పూర్తి అయిన తరువాత లబ్ధిదారులకు రూ.2 లక్షలను చెల్లిస్తున్నారు. ఉపాధి హామి పథకం ద్వారా కలుగుతున్న లబ్ధి (90 రోజుల పనిదినాలమొత్తం, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం నిమిత్తం నిర్దేశించిన మొత్తం) వారి ఖాతాల్లోకే నేరుగా జమ అవుతుంది, ఈ నేపథ్యంలో లబ్ధిదారులు ఇంటి శ్లాబ్ వేసిన తరువాత చెల్లించే మొత్తాన్ని రూ.1.60 లక్షలుగా అందేచేయాలని ప్రభుత్వం నిర్ణయించనట్లు మంత్రి వివరించారు. ఇకపై శ్లాబ్ పూర్తి అయిన తరువాత రూ.1.60 లక్షలు లబ్ధిదారుల ఖాతాల్లో జమ అవుతాయి. పరిపాలనా సౌలభ్యం రీత్యా ఈ మార్పులు అనివార్యమయ్యాయని, లబ్ధిదారులు ఈ మార్పును గమనించి ప్రభుత్వంతో సహకరించాల్సిందిగా మంత్రి కోరారు

## బీహార్ ప్రచారానికి కాంగ్రెస్ సిద్ధం...



బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమాలను ముమ్మరం చేసింది. తొలి దశ ఎన్నికల కోసం 40 మంది స్టార్ క్యాంపెయినర్లతో కూడిన జాబితాను ఆదివారం విడుదల చేసింది. ఈ జాబితాలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రాలకు చోటు కల్పించింది. పార్టీ తరపున ప్రచారం చేయనున్న ప్రముఖులలో కన్హయ్య కుమార్, స్వతంత్ర ఎంపీ పప్పూ యాదవ్ (రాజేష్ రంజన్) కూడా ఉన్నారు. వీరితో పాటు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శులు కేసీ వేణుగోపాల్, భూపేష్ బఘేల్, సచిన్ పైలట్, రణ్‌దీప్ సుర్జేవాలా, సయ్యద్ నసీర్ హుస్సేన్ వంటి కీలక నేతలు బిహార్‌లో ప్రచారం నిర్వహించనున్నారు. రాజస్థాన్ మాజీ సీఎం అశోక్ గెహ్లాట్, హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్విందర్ సింగ్ సుఖు, దిగ్విజయ్ సింగ్, అధిర్ రంజన్ చౌదరి, మీరా కుమార్, తారిఖ్ అన్వర్ కూడా ఈ జాబితాలో ఉన్నారు. బీహార్ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి కృష్ణ అల్లవారపు, పీసీసీ అధ్యక్షుడు రాజేష్ రామ్, సీనియర్ నేతలు గౌరవ్ గొగోయ్, మహమ్మద్ జావేద్, అఖిలేశ్ ప్రసాద్ సింగ్ వంటి స్థానిక నేతలకు కూడా ప్రచార బాధ్యతలు అప్పగించారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికలు నవంబర్ 6, 11 తేదీల్లో రెండు దశల్లో జరగనుండగా, నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపడతారు. ఆర్జేడీ, కాంగ్రెస్, వామపక్షాలు భాగస్వాములుగా ఉన్న 'ఇండియా' కూటమి, తమ ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్‌ను ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే.

## కురుమూర్తి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న మంత్రి వాకిటి శ్రీహరి









# గోమాత మత విశ్వాసం కానే కాదు...






గెలుపొందిన విజేతలకు నా అభినందనలు. కానీ అంతకంటే సంతోషం కలిగించే విషయం ఏమిటంటే.... గోమాత, వ్యవసాయం, పర్యావరణంపై ఇంట్రెస్ట్ తో పరీక్షలకు హాజరైన వేలాది మంది విద్యార్థులందరినీ మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. 4 లక్షల మంది విద్యార్థులు పరీక్షలు రాయడం, వారికి ప్రశంసా పత్రాలు అందించడం చాలా గ్రేట్.

నగరాలు, పట్టాణాల్లోకే కాదు... గ్రామాల్లోకి కూడా పాల ప్యాకెట్లు, పాల పౌడర్ డబ్బాలు, ప్యాకేజ్డ్ మిల్క్ ప్రొడక్ట్స్ (పాల ఉత్పత్తులు) వచ్చేసినయ్. నూటికి 90 శాతం మంది వాటిపైనే ఆధారపడి జీవించే పరిస్థితిలోకి వచ్చేసినం. లేచిన దగ్గర నుండి రాత్రి పడుకునే వరకు తినే తిండి, తాగే నీళ్ల వరకు అన్నీ కలుషితం అయిపోయినయ్. కడుపులో పిండాన్ని కూడా మనం తినే తిండితో కలుషితం చేస్తున్నం. బయట ప్రపంచంలోకి అడుగు పెట్టింది మొదలు జీవితాంతం రకరకాల టీకాలు, ఇంజక్షన్లు, మందులు, టెస్ట్ లతోనే గడిపే పరిస్థితి వచ్చింది. దీనికి కారణం మన భారతీయ సంస్కృతి, సనాతన ధర్మం, మన జీవన విధానాన్ని మర్చిపోయి... విదేశీ సంస్కృతికి, జీవన విధానానికి అలవాటు పడటమే ప్రధాన కారణం. పరిస్థితి ఇదే విధంగా కొనసాగితే... మన భవిష్యత్ తరాల మనుగడే ప్రమాదంలోకి వెళ్లే అవకాశముంది. ఈ పద్ధతి మారాలంటే... భారతీయ మూలాలపై నేటి తరానికి అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైంది. అందుకోసం పాటుపడుతున్న గోసేవా విభాగానికి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నా. ఇక్కడికి విచ్చేసిన విద్యార్థులందరినీ అభినందిస్తున్నా.

తల్లి తరువాత అంతటి గొప్ప స్థానం ఆవుకు ఇస్తాం. అందుకే గోమాత అని పిలుచుకుంటాం. మన పండించే పంటలకు, తిండికి, శక్తికి గోమాత ప్రధాన కేంద్ర బిందువు. పర్యావరణ పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తూ ప్రకృతి సమతుల్యతను కాపాడే జీవి ఏదైనా ఉందంటే అది గోమాత మాత్రమే. ఎందుకంటే గోమయం, గోమూత్రం, పాలు, పెరుగు, నెయ్యిసహా గోవు నుంచి వచ్చే ప్రతి ఉత్పత్తి పర్యావరణానికి అత్యంత అనుకూలమైనదే.

గోమయం (పేడ) పొలాలకు ఎరువుగా పనిచేస్తుంది. నేల సారాన్ని పెంచుతుంది. బయో గ్యాస్ తయారీకి ఉపయోగపడుతుంది. పిడకలు కాల్చినప్పుడు వాయు కాలుష్యం తగ్గుతుంది. పేడతో ఇళ్లు పూయడం వలన యాంటీబ్యాక్టీరియల్ గుణాలు ఉంటాయి. గోమూత్రం (Cow urine) అనేక వైరస్‌లను చంపే గుణాలు కలిగి ఉంది. గోమూత్రాన్ని ఆర్గానిక్ పెస్టిసైడ్ (సేంద్రీయ పీడకనాశిని) వాడతాం. గోమూత్రం ం గోమయం కలిపి జీవామృతం తయారు చేసి యూరియా, డీఏపీల అవసరం లేకుండా పంటలను పండించవచ్చు. అన్నింటికీ మించి భూసారం పెరగడమే కాకుండా రసాయన కాలుష్యాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడుతుంది. ఒక్క మాటలో చెప్పాలంటే "గోమాతను కాపాడితే ప్రకృతిని కాపాడినట్లే. ప్రకృతిని కాపాడితే మన భవిష్యత్తును కాపాడినట్టే. ఇంకా చెప్పాలంటే మన సంస్కృతి, మన భవిష్యత్తు, మన భూమాత మనుగడ ... ఈ గోమాతలోనే దాగి ఉన్నాయి. గో సంతతిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉంది. గోవు అంటే మనకు పాలు ఇచ్చే జంతువు మాత్రమే కాదుద.. ఆమె మనకు ప్రాణం ఇచ్చే జీవం. ఎందుకంటే గోవు మనకు పాలు ఇస్తుంది.. గోమయం నేలకు జీవం ఇస్తుంది%ొ% గోమూత్రం పంటలకు రక్షణ ఇస్తుంది%ొ% ఇలా గోవు జీవన చక్రంలో ప్రతి అణువూ పర్యావరణ మిత్రం. ఇవి కేవలం మతపరమైన విశ్వాసాలు కావు. సైన్స్ ( శాస్త్రం) అంగీకరించిన నిజాలు. అందుకే ఇప్పుడు ప్రపంచ దేశాలన్నీ కూడా "కౌ-బేస్డ్ ఆర్గానిక్ ఫార్మింగ్" వైపు అడుగులు వేస్తున్నాయి. ఈరోజు







విదేశాలు ఆసక్తి చూపుతున్న ఈ "కౌ-బేస్డ్ ఆర్గానిక్ ఫార్మింగ్" శతాబ్దాల క్రితమే మన భారతదేశం ఆచరించి అద్భుత ఫలాలను అందించింది. అసలు గోవు మత సంబంధమైన అంశం కానే కాదు... అన్ని మతాలకు తల్లి లాంటిది గోమాత. ఇస్లాంలో మత పెద్దలు కొందరు గోవును పక్కన పెట్టుకుని నమాజ్ చేసుకునే సందర్భాలు కోకొల్లలు. అందుకే మనకు గోశాల అంటే జంతువుల ఆశ్రయం కాదు.. పర్యావరణ పాఠశాల!. మన తల్లి మన కోసం మాత్రమే పాలను ఇస్తుంది. కానీ గోమాత సమస్త మానవ జాతి మనుగడ కోసం పాలు ఇస్తుంది. భూమాతను కాపాడుతుంది. గోవు నడియాడిన నేల సారంగా ఉంటుంది. గాలి స్వచ్ఛంగా ఉంటుంది. మనసు ప్రశాంతంగా ఉంటుంది. గోవును కాపాడితే ప్రకృతిని కాపాడినట్టే,.. ప్రకృతిని కాపాడితే మన భవిష్యత్తును కాపాడినట్టే. అందుకే గోమాతను కాపాడడం ం మన అందరి పవిత్ర బాధ్యత!

బాధాకరమైన విషయం ఏందంటే... గోమాత సంరక్షణ అనే మాటే కరువైంది. కొంత మంది మనసులో ఉన్నా అక్కడే ఆగిపోయింది. ఆచరణలో మాత్రం లేనేలేదు. అందుకే ఇయాళ పర్యావరణం కలుషితమైంది. నిత్యం ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తున్నాయి. గోవులను సంరక్షించడమే మర్చిపోయినం. అందుకే గోవులు రోడ్ల మీద తిరుగుతూ చెత్తకుప్పల్లో ఆహారం వెతుకుతున్నాయి. ఒకప్పుడు మన పూర్వీకులు గోమాతను పూజిస్తే, ఇయాళ మనం గోమాతను చెత్త, ప్లాస్టిక్ వస్తువులు తినే జంతువుగా మార్చేశాం. ప్రభుత్వాలు గోమాత పేరుతో పథకాలు ప్రకటిస్తాయి.. కానీ అవి కాగితాలకే పరిమితమైనయ్. కొందరైతే గోమాత సంరక్షణను కేవలం మతపరమైన అంశంగా చూస్తున్నారు. గోవును కోల్పోతే ఏమవుతుందో కూడా ఆలోచించడం లేదు. గోవు లేకపోవడం వల్లే రైతులు రసాయన ఎరువులకు బానిసలయ్యారు. గోమయం, గోమూత్రం లేక నేల బలహీనమై పంటలు విషతుల్యమై చివరకు మనం తినే తిండి కెమికల్స్ తో నిండి పోయిందనే విషయాన్ని మర్చిపోతున్నం. సమస్త రోగాలకు మనం తినే తిండే కారణమని విస్మరిస్తున్నం. పాలిచ్చే అమ్మను విస్మరించి రోడ్డున పడేయడం ఎంత పాపమే... భూమాతను, సమస్త ప్రకృతిని కాపాడే గోమాతను విస్మరించి రోడ్డు పాల్జేయడం అంతకంటే ఘోరం.

కేంద్రం తీసుకుంటున్న చర్యలు

రైతన్నలు ఎప్పుడైతే పురుగు మందులు కొడతారో, అవి తిన్న మనం రోగాలు ఎక్కువైపోయి హాస్పిటల్ పాలు అవుతున్నాము. కొంతమంది దుర్మార్గులు ఆవుల జాతి మొత్తం అంతరించిపోయేటట్టు చేశారు. దీన్ని ఆపాలని మా ప్రభుత్వం , వీటి మీద అవేర్నెస్ పెంచి ఆవు యొక్క గొప్పతనం ఏంటి ?ఆవు లేకపోతే ఎందుకు వ్యవసాయం కుంటుపడుతది ,ఆవు లేకపోతే వ్యవసాయంలో రైతన్నకు పెట్టుబడి ఎక్కువైపోయి ,తను అప్పుల పాలై తను కష్టాలు పాలవుతున్నాడు, వీటిని ఆపడానికి మోదీగారి ప్రభుత్వం చాలా కార్యక్రమాలు నిర్వహిస్తోంది. 1)రాష్ట్రీయ గోకుల్ మిషన్ 2) నేషనల్ మిషన్ అన్ నేచురల్ ఫామింగ్( NMNF), 3) లైవ్ స్టాక్ హెల్త్ అండ్ డిసీజ్ కంట్రోల్ ప్రోగ్రామ్ , 4 నేషనల్ ప్రోగ్రామ్ ఫర్ డైరీ డెవలప్మెంట్ 5) నేషనల్ అనిమల్ డిసీజ్ కంట్రోల్ ప్రోగ్రామ్ లాంటి పథకాల వల్ల గోవుల యొక్క సంతతి పెరిగేటట్లుగా చేస్తున్నాం. వ్యవసాయ, అనుబంధ రంగాల ఉత్పత్తులపై సున్నా శాతం జీఎస్టీ విధించాం.

మనం, మన పిల్లలు బాగుండాలంటే గోవులను కాపాడుకోవాలి. మన రాష్ట్రంలో 4 కోట్ల మంది జనాభా ఉంటే రాష్ట్ర ప్రభుత్వ లెక్కల ప్రకారం 42 లక్షల పశు సంపద మాత్రమే ఉంది. అందులో సగం పాలు ఇవ్వనివే ఉన్నాయి. నిజం చెప్పాలంటే ఇవి ఇచ్చే పాలు ఒక్క హైదరాబాద్ నగరానికే సరిపోవు. అందుకే ప్యాకెట్ పాలు, పౌడర్ డబ్బాలపై ఆధారపడుతున్నాం. ఈ పద్ధతి మారాలి. ప్రతి గ్రామంలో గోశాలను ఏర్పాటు చేస్తాం. ప్రతి పాఠశాలలో పిల్లలకు గోమాత విలువ నేర్పేలా పాఠ్యాంశాలను చేరుస్తాం. ప్రతి రైతు తన నేలకీ గోవుతో బంధం తిరిగి ఏర్పరిచేలా చర్యలు తీసుకుంటాం. వ్యవసాయానికి అనుబంధంగా పశు పోషణను ప్రోత్సహించాలి.

వెలుతురు

# కామ్రేడ్స్ మహబూబ్ పాషా నరహరి ఆశయాలు సాధిస్తాం

**- సీపీఎం పార్టీ మంచాల మండల కార్యవర్గసభ్యులు మార బుగ్గరాములు**



**మంచాల వెలుతురు అక్టోబర్ 26:**
మంచాల మండలం సిపిఎం పార్టీ కామ్రేడ్ పాషా నరహరి 36 వ వర్ధంతి సందర్భంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆరుట్ల గ్రామంలోని కామ్రేడ్స్ మహబూబ్ పాషానరహరి గార్ల స్థూపానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించి 36వ వర్తంతి ఘనంగా నిర్వహించారు సందర్భంగా మంచాల మండల సిపిఎం పార్టీ కార్యవర్గసభ్యుడు మార బుగ్గరాములు మాట్లాడుతూ పేదల కోసం నిరంతరం పనిచేసే నాయకులను అంతమొందిస్తే ఎర్రజెండా ఉండదని భావించి కాంగ్రెస్, బీజేపీ ఆర్ఎస్ఎస్ గుండాలు హత్య చేసారని అన్నారు ఎంతమందిని చంపిన ఎర్రజెండా పోదని పేదరికం ఉన్నన్ని రోజులు ప్రజలు కష్టాలు కన్నీళ్లు ఉన్నన్ని రోజులు ఎర్రజెండా ఉంటుంది అన్నారు రోజురోజుకు ప్రపంచంలో ఎర్రజండా వామపక్ష దేశాలు పెరుగుతున్నాయని అన్నారు ఆరుట్ల గ్రామంలో కూడా పైరవీలు సెటిల్మెంట్, పంచాయతీ దందాలు పెరిగాయాని నీతి నిజాయితీ లేకుండా పోయిందని అన్నారు ప్రతి సిపిఎం పార్టీ కార్యకర్త నాయకుడు కామ్రేడ్స్ మహబూబ్ పాషా నరహరి గార్ల ఆశయ సాధనకోసం పనిచేయాలి వాళ్ళ అడుగుజాడల్లో నడవాలి అని అన్నారు ఈకార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు పుల్లగల్ల గోపాల్ ఆరుట్ల గ్రామశాఖ కార్యదర్శి కొండిగారి బుచ్చయ్య కార్యదర్శులు బోయపల్లి అంజయ్య చిందం బీరప్ప మరియు అనుపటి గణేష్, బడ్డు విజయ్, కొండిగారి శంకరయ్య, బండకాడి మల్లేష్, ఆనంగల్ల అశోక్, తాళ్ల నర్సింహా చీమర్ల ముత్తయ్య పూజారి రాజు తిమ్మాగాళ్ల శంకరయ్య కొండిగారి బుగ్గరాములు దర్శన్, సీనియర్ నాయకులు రావుల చంద్రయ్య లొంగరి మారయ్య నూకం బుగ్గయ్య మార యాదయ్య ఎస్ఎఫ్ఐ నాయకులు కొండిగారి ప్రసాద్, మంకు ప్రకాష్, జగన్ భరత్ తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్ మెంట్ కోసం ప్రైవేట్ విద్యా సంస్థలు చేసే పోరాటానికి బీసీ సంక్షేమ సంఘం సంపూర్ణ మద్దతు

**- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి లింగంగౌడ్**



**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 26:**
సకాలంలో ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా గత ప్రభుత్వం ప్రైవేట్ కళాశాలలను ఇబ్బందులకు గురిచేసిందని అదే పద్ధతిని ప్రస్తుత ప్రభుత్వం అవలంబిస్తుందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విడతల వారీగా దసరాకు ముందు ఫీజు బకాయిలు లు విడుదల చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిందని ఇంతవరకు హామీ హామీగానే మిగిలిపోయింది గాని విద్యార్థులకు నయా పైసా ఇవ్వ లేదన్నారు. ఫీజు రియంబర్స్మెంట్ విడుదల కోసం ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు చేసే వాటికి బీసీ సంక్షేమ సంఘం పూర్తి మద్దతు ఇస్తుందని లింగంగౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం నేత గూడూరు భాస్కర్ ఉన్నారు



# బిఆర్ఎస్ ట్విట్టర్ టిల్లు లాజిక్

- ముస్లిం కబ్రస్తానాలకు ఒకే కానీ హిందూ ఆలయాలు వద్దా?
- బిఆర్ఎస్ పార్టీ ముస్లింల కోసం కబ్రస్తానాలు డిమాండు చేయవచ్చు, కానీ బిజెపి హిందూ దేవాలయాల గురించి మాట్లాడితే అది తప్పా?
- బంజారాహిల్స్ పెద్దమ్మ గుడి పునర్నిర్మాణం చెయ్యడం తప్పా?
- నేను ఆలయాల గురించి మాట్లాడినప్పుడు అభివృద్ధి గురించీ మాట్లాడా కానీ కొందరి మూరు?లకు అందులో వారికి నచ్చిన మాటలే వినిపిస్తాయి.
- హైదరాబాద్‌లో ఒక్క వాన పడితే చాలు ట్విట్టర్ టిల్లు మున్సిపల్ మంత్రిగా పదేళ్ల వైఫల్యం బయటపడి పోతుంది.
- నువ్వు జూబ్లీహిల్స్ అంటే కేవలం బంగళాలు అనుకున్నావు.
- ఇప్పుడు బస్తీల ప్రజలు మాట్లాడుతున్నారని, కేసీఆర్ కుమారుడు నటన మొదలుపెట్టాడు.
- మేము దేవాలయాలు నగరం మధ్యలో ఉండాలని, కబ్రస్తానాలు బయట ఉండాలని నమ్ముతాం.
- కానీ నువ్వు మాత్రం ఈ నగరాన్నే కబ్రస్తానంలా మార్చాలనుకుంటున్నావు.
- ఇది దుష్ట రాజకీయాలు కాకపోతే, హిందువులపై దాడులకు నువ్వు ఎందుకు మౌనంగా ఉన్నావు.
- సికింద్రాబాద్‌లో ముత్యాలమ్మ గుడిపై దాడి జరిగినప్పుడు, బంజారాహిల్స్ పెద్దమ్మ గుడిని మార్చినప్పుడు
- వేములవాడలో గోవులు ఆలయ షెడ్లలో చనిపోయినప్పుడు
- భద్రాచలం ఆలయ భూములు ఆక్రమించి ఈఓపై దాడి చేసినప్పుడు
- గో రక్షక్ సోనూ సింగ్‌పై దాడి జరిగినప్పుడు
- హనుమాన్ విగ్రహం అపవిత్రం చేసినప్పుడు?
- కేసీఆర్ మా విశ్వాసాన్ని, నమ్మకాన్ని ఒక ఆటగా తీసుకున్నాడు దాని ఫలితం చూశాడు.
- అమ్మవారు శక్తివంతురాలు. ఆమె నాస్తికులకు తగిన శాస్తి చేస్తుంది.
- బండి సంజయ్ కుమార్ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి

హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 26:

# జూబ్లీహిల్స్ లో గెలుపు మాదే, మంచి మెజారిటీతో గెలుస్తాం

**- పిసిసి చీఫ్ ఎమ్మెల్సీ మహేష్ గౌడ్ మీడియాతో చిట్ చాట్**
**- జూబ్లిహిల్స్ లో 46 వేల ఇళ్లకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయి**
**- రాష్ట్రంలో పరిస్థితులు అన్నింటిని హైకమాండ్ అన్ని గమనిస్తుంది**
**- అందరం హైకమాండ్ రాడార్ లో ఉన్నాం**
**- మంత్రుల పంచాయతీ ముగిసిన అధ్యాయం**


**న్యూఢిల్లీ వెలుతురు అక్టోబర్ 26:**
పిసిసి చీఫ్ ఎమ్మెల్సీ మహేష్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ ఎవరు ఎక్కడైనా కులాల గురించి, మతాల గురించి మాట్లాడటం ఆక్షేపణీయం పోలీసులు రావడంతో పానిక్ అయినట్లు చెప్పింది.. ఎంత ఎదిగితే అంత ఒదగాలి గోడలకు చెవులు ఉండే సమయం...జాగ్రత్తగా మాట్లాడాలి పోలీసులది కమ్యూనికేషన్ గ్యాప్ కేటీఆర్, హరీష్ రావులు ఎడ్వాంటేజీ గా తీసుకుంటున్నారు కొంతమంది ఎమ్మెల్యేలకు డిసిసి బాధ్యతలు ఇచ్చే అవకాశం ఉంది ఉత్తకుమార్ రెడ్డి సతీమణి డిసిసి అధ్యక్ష పదవి కోసం అప్లై చేసినట్లు అన్నారు, కొన్ని చోట్ల ఎమ్మెల్యేలు డిసిసి బాధ్యతలు తీసుకోవడం మంచిది, ఎమ్మెల్యేలకు డిసిసి పదవులు డబుల్ పోస్టులుగా చూడం, కుటుంబాలు అంటే అప్పటికే పార్టీలో ఉండి, సర్వీస్ చేస్తుంటే అడ్డంకి ఉండదు, ఉన్నపలంగా తెరపైకి వచ్చి పోస్టులు అడిగితే ఇవ్వరు, నేను పార్టీలో ఉన్నా.. నాకొడుకు ఇప్పటిప్పుడు వచ్చి పోస్ట్ అడిగితే ఇవ్వరు, రెండు పదవులు ఉండొద్దు అనే నిబంధన ఉంది, ఒక పదవికి సెలెక్ట్ అయితే, ఇంకో పదవికి రాజీనామా చేస్తారు, కేంద్రం నుంచి సరైన విధంగా రాష్ట్రానికి సహకారం లేదు, రాజకీయాలు ఎన్నికల వరకే, అభివృద్ధి కోసం అందరూ కలిసి పని చెయ్యాలి, మెట్రో ఫేస్ టూ



కు కిషన్ రెడ్డి అడ్డంకి, కిషన్ రెడ్డికి బాధ్యత లేదా మా అభిప్రాయాలను తీసుకున్నారు, ఉత్తం తన అభిప్రాయాలను పంపారు జీవన్ రెడ్డి, లక్ష్మణ్ ల మధ్య గురు శిష్యుల బంధం పార్టీ అన్నింటికి సుప్రీం పార్టీ నియమావళికి లోబడి నడుచుకోవాలి బిజెపి ఎప్పుడైనా మతం అంశమే కదా మతం పేరుతో ఓట్లు దండుకోవడమే కదా బిజెపి నేతలు మతం కులం పేరుతో ఓట్లు అడుగుతున్నారు కిషన్ రెడ్డి సికింద్రాబాద్ కు ఏం చేశాడు.. మతం పేరుతో ఓట్లు అడుగుతున్నారు కేంద్ర మంత్రిగా ఉండి బండి సంజయ్ చిల్లరగా మాట్లాడారు ఒక్కో నియోజక అభివృద్ధి జరుగుతోంది వ్యక్తిగత విషయాల జోలికి వెళ్ళడం మా సంస్కృతి కాదు మాగంటి కుటుంబ విషయాలు.. మీడియాలో చూశాకే తెలుసు జూబ్లీహిల్స్ లో 10 ఏళ్లు వాళ్లే గెలిచారు మరి ఓట్ చోరీ ఎవ్వరు చేశారు ఓట్ చోరీ పై తొలుత పిర్యాదు చేసింది రేవంత్ రెడ్డి అధికారులు మంత్రులు ఎవరైనా జవాబుదారీ తనంగా ఉండాలి కేసీఆర్ ను ఉద్యమ నాయకుడిగా గౌరవిస్తాం కెసిఆర్ పరిపాలన మాత్రం గాడి తప్పింది..రాష్ట్రం దివాళా తీసింది బనకచర్ల విషయంలో కేసీఆర్ ఉదాసీనంగా వ్యవహరించారు కవిత వాస్తవాలు మాట్లాడాలి గత పదేళ్ల పాలనలో కవిత భాగస్వామిగా ఉంది.. అపుడు అమరవీరులకు ఎందుకు న్యాయం చెయ్యలేదు

# రౌడీ షీటర్లకు మద్దతిచ్చే వాళ్లు సంఘ విద్రోహ శక్తులే

**- సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీ చైతన్య, కానిస్టేబుల్ వీఎస్ఎన్ మూర్తి తెగువ భేష్**
**- యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న డీసీపీ, కానిస్టేబుల్ ను పరామర్శించిన కేంద్ర మంత్రి**
**- వారి ఆరోగ్య పరిస్థితిపై డాక్టర్లను అడిగి తెలుసుకున్న బండి సంజయ్**
**- మెరుగైన చికిత్స అందిస్తున్నామని చెప్పిన వైద్యులు**





**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 26:**
సంఘ విద్రోహ శక్తులకు, రౌడీషీటర్లకు మద్దతిచ్చే వాళ్లు కూడా సంఘ విద్రోహశక్తులుగానే పరిగణించాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. శాంతిభద్రతల విషయంలో పోలీసులు రాజీ పడొద్దని, ముఖ్యంగా సంఘ విద్రోహ శక్తులను కఠినంగా అణిచి వేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విషయంలో పోలీసులకు కేంద్రం పూర్తిగా అండగా ఉంటుందన్నారు. రౌడీషీటర్ అన్సారీ దాడిలో గాయపడి సోమాజీగూడ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీ చైతన్య కుమార్, కానిస్టేబుల్ వీఎస్ఎన్.మూర్తి లను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కొద్దిసేపటి క్రితం పరామర్శించారు. డీసీపీ, కానిస్టేబుల్ ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. రౌడీషీటర్ అన్సారీ దాడితో డీసీపీ, కానిస్టేబుల్ తీవ్ర గాయాలు అయ్యాయని ఈ సందర్భంగా వైద్యులు కేంద్ర మంత్రికి వివరించారు. ప్రస్తుతం మెరుగైన వైద్య చికిత్స అందిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా డీసీపీ చైతన్య, కానిస్టేబుల్ ను పరామర్శించిన బండి సంజయ్ వారు చూపిన తెగువను కొనియాడారు. శాంతి భద్రతల విషయంలో రాజీ పడొద్దని, సంఘ విద్రోహ శక్తులను అణిచి వేయాల్సిందేనని చెప్పారు. ఈ విషయంలో కేంద్రం పూర్తిగా సహకరిస్తుందని చెప్పారు.

# ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడమేనా ప్రధాన లక్ష్యం

**- ఇబ్రహీంపట్నం చెరువుకట్ట రూపురేఖలు మారుస్తా**
**- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**



**ఇబ్రహీంపట్నం వెలుతురు అక్టోబర్ 26:**
ఇబ్రహీంపట్నం చెరువుకట్ట సుందరీకరణ పనులపై పలుశాఖల అధికారులతో హైదరాబాద్ లోని ఆర్ & బీ కార్యాలయంలో సమీక్ష నిర్వహించిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఈసందర్భంగా మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఇబ్రహీంపట్నం చెర్వుకట్ట రూపురేకలు మారుతాయని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు గత ప్రభుత్వ అవగాహనా రాహిత్యం వల్ల నియోజకవర్గ అభివృద్ధి కుంటు పడిందని రాష్టంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక నియోజకవర్గంలో వందలాది కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందని అన్నారు రానున్న రోజుల్లో నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడమేనా ప్రధాన లక్ష్యం అన్నారు ఇబ్రహీంపట్నం చెరువు కట్ట పైన జరుగుతున్న ప్రమాధాలను దృష్టిలో ఉంచుకొని వాటి నివారణకు తొందరలోనే అధికారులతో మరోసారి చర్చలు జరిపి నిర్ణయం తీసుకుంటామని అన్నారు ఈకార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రోడ్డు డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి మరియు ఇరిగేషన్ ఆర్ & బీహెచ్ఎండిఏ మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు

# భారతీయ ఆచార వ్యవహారాలను ఒరవడిగా ముందుకు తీసుకెళ్లాలి

### తెలంగాణ రాష్ట్ర శాసనసభ తొలి సభాపతి, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి





**హైదరాబాద్ వెలుతురు కల్చరల్ అక్టోబర్ 26 :**
సమాజంలో మారుతున్న స్థితిగతులే కాకుండా భారతీయ సంస్కృతి ఆచార వ్యవహారాలను పలు సాంస్కృతిక స్వచ్ఛంద సంస్థలు ఒరవడిగా ముందుకు తీసుకెళ్లాలని తెలంగాణ రాష్ట్ర శాసనసభ తొలి సభాపతి సిరికొండ మధుసూదనా చారి అన్నారు. ఉజ్వల సాంస్కృతిక సామాజిక స్వచ్ఛంద సేవా సంస్థ 8వ వార్షికోత్సవ వేడుకలు సందర్భంగా కల్చరల్ ఫెస్ట్ 2025ను రవీంద్రభారతిలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మధు సూదనాచారి పాల్గొని ప్రముఖ సంఖ్యాశాస్త్ర నిపుణుడు దైవజ్ఞ శర్మ, ప్రముఖ కేరళ జ్యోతిష్య నిపుణుడు డా. శివ నరసింహన్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో కుటుంబ వ్యవస్థలో అనేక మార్పులను చూస్తున్నామని పేర్కొన్నా రు. భారతీయ కుటుంబ విలువల ను భవిష్యత్ తరాలకు తెలియజేయవలసిన అవసరం ఉందన్నారు. దైవజ్ఞ శర్మ మాట్లాడుతూ ఉజ్వల సంస్థ అనేక విలక్షణమైన కార్యక్రమాలను నిర్వహిస్తూ కళాకారులను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలను నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వివిధ రంగాలలో సేవలందించిన వారిని గుర్తించి సేవ భారతి అవార్డులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో రామా అగ్రోటెక్ ఇండియా ఎల్ఎల్ సి డైరెక్టర్ అనిల్ యాదవ్, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ మైన్స్ నల్లగొండ సామ్యూల్ జాకప్, అసి స్టెంట్ డైరెక్టర్ ఆఫ్ హెల్త్ వికారాబాద్ బి. సత్యనారాయణ , కేరళ దమహాశాస్త్ర తంత్ర పీఠం బ్రహ్మశ్రీ ప్రదీప్ కుమార్ తాంత్రి, సంస్థ అధ్యక్షురాలు ఎం. లక్ష్మి తదితరులు పాల్గొ న్నారు. సభకు ముందు కళాకారులు ప్రదర్శించిన పలు నృత్య ప్రదర్శ న ఆకట్టుకున్నాయి.

## బీసీ విద్యార్థి దీక్షను విజయవంతం చేయండి

**రాజ్యసభ సభ్యులు, బీసీ జేఏసీ చైర్మన్ ఆర్.కృష్ణయ్య**



**వెలుతురు, హైదరాబాద్ అక్టోబర్ 26 :**
ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ఆవరణంలో నవంబర్ 4 నుంచి 8 వరకు బీసీ విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి బీసీ విద్యార్థి దీక్ష నుకు సంబంధించిన పోస్టర్ లను రాజ్యసభ సభ్యులు, బీసీ జెఏసి ఛైర్మన్ ఆర్.కృష్ణయ్య ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఉద్యమాల గడ్డ ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల వద్ద వచ్చే నెల నవంబర్ 4వ తేదీ నుంచి 8వ తేదీ వరకు బీసీ స్టూడెంట్ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి బీసీ విద్యార్థి దీక్షను బీసీల్లో ఉన్న మేధావులు యువత విద్యార్థులు సబ్బండ వర్గాలు విచ్చేసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బీసీల కు రావాల్సిన రిజర్వేషన్ విషయం లో అడ్డుపడుతున్న వ్యక్తులకు మేము ఒకటే సూచిస్తున్నామని మాకు రావాల్సిన వాటాను మా కు విడుదల చేయకపోతే భవిష్యత్తులో మా బీసీలకు రావాల్సిన రిజర్వేషన్లు ఇవ్వకుంటే భవిష్యత్తులో విద్యార్థు లందరినీ కలుపుకొని బీసీ ఉద్యమాన్ని మరింత ఉద్రిక్తం చేసి ఎవరు అయితే బీసీ రిజర్వేషన్లకు అడ్డుపడుతున్న దుష్ట ద్రోహుల ఇండ్లు, కార్యా లయాలు ముట్టడి చేసి బయటికి వెళ్లకుండా చేస్తామని హెచ్చరించారు. ఉస్మానియా యూనివర్సిటీ కేంద్రంగా బీసీ స్టూడెంట్ జేఏసీ నిర్వహిస్తున్న విద్యార్థి దీక్షను సబ్బండ వర్గాలు అదేవిధంగా మద్దతుదా రులు పాల్గొని విజయవంతం చేయ వలసిందిగా కోరారు.

# సంపాదకీయం..

# గూగుల్ డేటా సెంటర్.. వంద అనుమానాలు



గ్లోబల్ టెక్ దిగ్గజం గూగుల్ వైజాగ్‌లో ఎంటరవుతోంది. ఇంటర్నెట్ ప్రపంచాన్నే తన గుప్పిట్లో పెట్టుకున్న గూగుల్.. ప్రపంచంలోనే అతిపెద్ద AI హబ్‌ను విశాఖపట్నంలో ఏర్పాటు చేస్తోంది. ఇంతవరకూ అమెరికా బయట గూగుల్ ఇంత భారీ ప్రాజెక్టు ఏర్పాటు చేయలేదు. ఏకంగా లక్షా 30వేల కోట్ల పెట్టుబడి వస్తున్నట్లు ప్రకటించింది. ఇంత పెద్ద సంస్థ అంత పెద్ద పెట్టుబడిని పెడుతుంటే.. అది రాష్ట్రానికి గర్వకారణంగానే ఉంటుంది. అయితే ఈ ప్రాజెక్టుపై సంబరం ఎంతుందో ఆందోళన కూడా అదే స్థాయిలో ఉంది. ఒక బిగ్ జెయింట్ వచ్చినప్పుడు.. ఎలాంటి ఎకోసిస్టమ్ వస్తుందన్న దానికి హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ ఉదాహరణగా ఉంది. ఇప్పుడు అదే సిమిలారిటీ వైజాగ్‌లో కనిపిస్తోంది. కానీ మరి అలాంటి డవలప్‌మెంట్ ఇక్కడ వస్తుందా..? ప్రభుత్వం చెప్పే ఉద్యోగాలు రావు అని, పర్యావరణపరంగా సమస్యలు అని.. ఈ ప్రభుత్వం గూగుల్‌ను రప్పించడం కోసం ఉదారంగా చాలా తాయిలాలు ఇచ్చేసిందని.. ప్రచారం జరుగుతోంది. ఇంత జరుగుతున్నప్పుడు.. ప్రభుత్వం వైపు నుంచి దానిపై క్లారిటీ ఇవ్వాల్సిన అవసరం ఉంది. గూగుల్ రాకపై అధికార ప్రకటన వచ్చింది, ఆ తర్వాత సంబంధిత మంత్రి లోకేష్ మీడియా సమావేశంలో చాలా విషయాలు చెప్పారు. అయినా కానీ కొన్ని ప్రశ్నలు అలాగే మిగిలిపోయాయి. దీనిపై ప్రభుత్వం నుంచి మాత్రం క్లారిటీ రావడం లేదు. లక్ష కోట్లకు పైగా పెట్టుబడి అంటే.. ఆ స్థాయిలో ఉద్యోగాలు ఉండాలి కదా.. ప్రభుత్వం ఏకంగా 1.8లక్షల ఉద్యోగాలు వస్తాయంటోంది. దీనిపైనే ఎక్కువ సందేహాలున్నాయి. మామూలుగా ఓ డేటా సెంటర్‌లో 200 కు మించి శాశ్వత ఉద్యోగాలు ఉండవని లెక్కలు చెబుతున్నాయి. పరోక్ష ఉద్యోగాలు ఓ 600 ఉంటాయి. అంటే మొత్తం 1000కి మించి వచ్చే అవకాశం లేదు. నిర్మాణ సమయంలో 20వేల మందికి తాత్కాలిక ఉద్యోగాలు ఉంటాయి. వైసీపీ ప్రభుత్వంలో అదానీ సెంటర్ 300 మెగావాట్లతో ఏర్పాటు చేస్తున్నప్పుడు.. 39వేల ఉద్యోగాలు వస్తాయని స్వయంగా అప్పటి సీఎం జగన్ చెప్పారు. ఇప్పుడు వస్తోంది.. దానికి 3రెట్లు ఉంది. అంటే లక్షా 20వేల ఉద్యోగాలు రావాలి... డేటా సెంటర్‌తో పాటు.. ఐటీ పార్క్, స్కిల్ యూనివర్సిటీ కూడా ఉంది అందుకే అన్ని ఉద్యోగాలు చెప్పామంటోంది. అప్పటి ఐటీ మంత్రి గుడివాడ అమరనాథ్ ఉద్యోగాల గురించి ప్రశ్నిస్తున్నారు. కానీ అన్ని ఉద్యోగాలు ఎలా వస్తాయని ప్రభుత్వం నుంచి అధికారికంగా క్లారిటీ ఇవ్వడం లేదు. డేటా సెంటర్ కాకుండా ఇంకేమైనా వస్తాయా..?డేటా సెంటర్ కోసం తుర్లవాడలో 200 ఎకరాలు, ఆనందపురం ముడసర్లోవలో 100 ఎకరాలు, రాంబిల్లిలో 160 ఎకరాలు తీసుకున్నారు. ఈ మూడూ ఒకచోట లేవు. ఈ మూడు చోట్ల కలిపి క్లస్టర్ వస్తోందా.. లేదా వేరు వేరు ప్రాజెక్టులా.. దీనిపై స్పష్టత రావాల్సి ఉంది. పెద్ద ప్రాజెక్టు రావాలన్నా ఎన్విరాన్‌మెంటల్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ జరగాలి.. ఈ ప్రాజెక్టు కోసం ఆ అసెస్‌మెంట్ జరిగిందా.. జరిగితే దాని ఇంపాక్ట్ ఏంటి.. అన్నది ఎక్కడా పబ్లిక్ డాక్యుమెంట్ లేదు. ఈ ప్రాజెక్టు వల్ల పర్యావరణంపై పడే ప్రభావం ఏంటన్నదానిపై ప్రభుత్వం క్లారిటీ ఇవ్వడం లేదు. పర్యావరణ ప్రభావ అంచనా కోసం పబ్లిక్ హియరింగ్ జరపాలి. బహుశా దానిని ముందు ముందు నిర్వహిస్తారా లేక అన్ని అనుమతులు ఇచ్చేశారా... దీని గురించి చెప్పడం లేదు. ప్రాజెక్టుకు సంబంధించిన ఏ నివేదికలు బయట పెట్టడం లేదు కాబట్టి భూ కేటాయింపులు రద్దు చేయాలని హ్యూమన్ రైట్స్ ఫోరమ్ డిమాండ్ చేస్తోంది. గూగుల్ లాంటి భారీ ప్రాజెక్టును ఆకర్షించడానికి ఇన్సెంటివ్‌లు ఇవ్వాల్సి ఉంటుంది. అందులో ఏం తప్పు లేదు. చాలా సందర్భాల్లో సంప్రదింపుల ద్వారా ఇది జరుగుతుంది. ఒక్కో సందర్భంలో ఇలాంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టును తీసుకురావడానికి.. ఇతర రాష్ట్రాలతో పోటీని తట్టుకోవడానికి ఎక్కువగానే రాయితీలు ఇవ్వాల్సి ఉంటుంది. అయితే గూగుల్‌తో వస్తున్న లాభం కంటే.. ప్రభుత్వం ఇస్తున్న రాయితీలే ఎక్కువ అని విమర్శలు వచ్చాయి. కర్ణాటక మంత్రి ప్రియాంక్ ఖర్గే.. ఏపీ ప్రభుత్వం 22వేల కోట్ల రాయితీలు ఇచ్చిందని.. చెప్పారు. ఏపీలో ఉన్న ఆర్థిక పరిస్థితికి అంత అవసరమా.. ఇది రైట్ ఇన్వెస్ట్‌మెంట్ కాదు అని ఆయన విమర్శించారు. గూగుల్‌కి ఏమిచ్చారు అన్నది స్పష్టంగా ఎక్కడా చెప్పలేదు. మనీ కంట్రోల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో లోకేష్ మాత్రం భూమిని ఊరికే ఇవ్వలేదని మార్కెట్ ప్రైస్‌లో కొంత డిస్కౌంట్ ఇచ్చామని చెప్పారు. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం భూమి విలువలో 25శాతం, కమర్షియల్ విద్యుత్‌లో యూనిట్‌కు ఒక రూపాయి... స్టేట్ జీఎస్టీ ఎస్జీఎస్టీలో పూర్తిగా మినహాయింపు, స్టాంప్ డ్యూటీ, ఎలక్టిసిటీ డ్యూటీ మినహాయింపులు ఇచ్చారని చెబుతున్నారు. దీని ద్వారా వచ్చే లాభం ఇన్ సెంటివ్ లను మించి ఉంటుందని ప్రభుత్వం స్పష్టంగా చెప్పడం లేదు. మిగతా రాష్ట్రాల్లో ఈ స్థాయిలో రాయితీలు లేవని చెబుతున్నారు. ఇప్పుడు ప్రజల్లో ఆందోళనకు కారణమైన అంశం ఇది. ఇతర దేశాల్లో డేటా సెంటర్లపై వ్యతిరేకత ఉందని.. దీనికి భారీ ఎత్తున నీళ్లు అవసరం అవుతాయని.. వైజాగ్‌లో డేటా సెంటర్ చుట్టుపక్కల భూగర్భ జలాలు అడుగంటి పోతాయని.. అక్కడ భూములు కొనొద్దని చాలా ప్రచారాలు జరుగుతున్నాయి. ఈ ఆందోళనలను ప్రభుత్వం పట్టించుకోవాలి. ఈ డేటాసెంటర్‌కు ఎంత నీరు అవసరం అవుతుందన్న డాక్యుమెంట్ లేదు. అయితే ఓపెన్ AI సోర్సుల ద్వారా అంచనా కట్టింది ఏంటంటే.. గూగుల్ డేటా సెంటర్‌కు ప్రతిరోజూ 11-19 మిలియన్ లీటర్ల నీరు అవసరం అని లెక్క గట్టారు. వైజాగ్ కు సరిపడా నీరు అవసరం అవుతుందా అని పరిశీలిస్తే.. అంత ఉండకపోవచ్చు. విశాఖపట్టణానికి ప్రతిరోజూ 400 మిలియన్ గ్యాలన్ల నీరు అవసరం అవుతోంది. ఏడాదికి 146 బిలియన్ లీటర్లు అవసరం.. డేటా సెంటర్‌కు ఏడాదికి 4-7 బిలియన్ లీటర్లు అవసరం. విశాఖ అవసరాల్లో 3-5% అవసరం అవుతుందని అర్థం అవుతోంది. ఈ లెక్కల ప్రకారం ఏడాదికి 0.25TMC అవసరం. అయితే ఇది అధికారిక సమాచారం కాదు. ఇది గోదావరి నుంచి ఇస్తామని చెబుతున్నారు కానీ.. ఏంత అనే క్లారిటీ లేదు. ఇది మరో ముఖ్యమైన విషయం. దీనిపై కూడా ప్రభుత్వం నుంచి ఎంత అవసరమో చెప్పలేదు. ఓపెన్ సోర్సులో ఉన్న సమాచారం ప్రకారం 1 GW డేటా సెంటర్‌ను ఒక గంట నిర్వహించాలంటే.. గిగా వాట్ విద్యుత్ అవసరం. ఇది ఒక రోజుకు 24 మిలియన్ వాట్ అవర్ అవసరం అవుతుంది. వైజాగ్ సిటీ మొత్తం ఉపయోగించేది రోజులు 18 మిలియన్ వాట్ అవర్. అంటే వైజాగ్ వాడే విద్యుత్ కంటే.. 30శాతం ఎక్కువ. ఈ లెక్కలు కరెక్టు అని కాదు.. అందుబాటులో ఉన్న సమాచారం మాత్రమే. అయితే దీనిపై లోకేష్ ఓ క్లారిటీ ఇచ్చారు. దీని కోసం ప్రత్యేకంగా గ్రిడ్ ఏర్పాటు చేస్తున్నామంటున్నారు. ఎంత విద్యుత్ అవసరమో చెప్పలేదు కానీ.. ఆ విద్యుత్ మొత్తం రెన్యువల్ ఎనర్జీ.. అంటే సోలార్, విండ్, స్టోరేజ్ ద్వారా చేస్తామన్నారు. ప్రత్యేకమైన గ్రిడ్ ఏర్పాటుకు గూగుల్ పెట్టుబడి పెడుతుందని.. ఆ విద్యుత్‌లో తాము డిస్కౌంట్ ఇస్తామని లోకేష్ చెప్పారు. అయితే ఈ గ్రిడ్ ద్వారా వచ్చే విద్యుత్ సరిపోతుందా.. పీక్ అవర్స్ లో సరిపోకపోతే.. థర్మల్ విద్యుత్ వాడాల్సి ఉంటుందన్న విమర్శలు ఉన్నాయి. దీనిపై స్పష్టత లేదు, గూగుల్ విషయంలో మరో విమర్శ.. ఇది చాలా రహస్యంగా ఉంచడం గురించి. పెట్టుబడులు కన్‌ఫామ్ అయ్యే వరకూ రహస్యంగా ఉంచడం అనేది వ్యూహాత్మక నిర్ణయమే. కానీ పారదర్శకతపై సందేహాలు వస్తున్నప్పుడు క్లారిటీ ఇవ్వాల్సి ఉంటుంది. గూగుల్ పెట్టుబడి పెట్టడానికి ముందు రోజు కూడా ప్రభుత్వ అధికారిక ప్రెస్‌నోట్‌లో 10 బిలియన్ డాలర్ల పెట్టుబడి అన్నారు. కానీ.. ఒప్పందం కుదిరిన తర్వాత.. అది 15 బిలియన్ డాలర్లు అని చెప్పారు. ఏకంగా 40వేల కోట్ల పెట్టుబడి పెరిగి పోయింది. ఒక్క రోజులో అంత పెరుగుదల ఎలా సాధ్యం అయింది.? గూగుల్‌తో పాటు.. అదానీ, ఎయిర్‌టెల్ చేరాయి. ఇదంతా ఎలా జరిగిందన్న విషయంలో పారదర్శకత లేదన్న వ్యాఖ్యానాలు ఉన్నాయి. ఇవి కాకుండా.. డేటా సెక్యూరిటీ.. డేటా సావరినీటి వంటి విషయాలపైనా చర్చ జరుగుతోంది. అయితే ఇండియాకు సంబంధించిన డేటా దేశం దాటి పోదని.. ఆ విషయంలో చట్టపరమైన రక్షణ ఉందని లోకేష్ చెప్పారు. కానీ పైన చర్చించిన మిగిలిన విషయాలపై ప్రభుత్వం క్లారిటీ ఇవ్వడం లేదు.

## వేడుకగా మహారుద్రాభిషేకం





**కాచిగూడ, వెలుతురు అక్టోబర్ 26:**

కార్తీక మాసం సందర్భంగా ఆర్య వైశ్య సంఘం ఇసామియా బజార్, ఆర్య వైశ్య మహిళా సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం కాచిగూడ లో మహా రుద్రాభిషేకం నిర్వహించారు. అర్యవైశ్య సంఘం ఇసామియా బజార్ అధ్యక్షుడు కల్వకుంట్ల శ్రీనివాస్ గుప్తా అధ్యక్షతన 11 మంది వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య 60కి పైగా జంటలు మహా రుద్రాభిషేకంలో పాల్గొని పూజలు నిర్వహించారు. సంఘ సభ్యులు, దాతలు అందించిన సహాయ సహకారాలతో రుద్రాభిషేకం వేడుకలు ఘనంగా జరిగాయి. లోక కళ్యాణార్థం జరిగిన ఈ పూజా కార్యక్రమాల్లో హైదరాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు సరాబ్ లక్ష్మణ్, మాజీ అధ్యక్షుడు కొమ్మిరిశెట్టి అనిల్ కుమార్, కార్యదర్శి గాదే మహేష్, కోశాధికారి కొక్కంద నిఖిలేష్, బెజగం శ్రీధర్, విప్పల్ అనిల్ కుమార్, గుండా మురళీకృష్ణ, అలంపల్లి రవికుమార్, గుండా విక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

## సింగారం గ్రామ తాజా మాజీ సర్పంచ్ గుర్రాల పరమేష్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా

**మునుగోడు వెలుతురు అక్టోబర్ 26 .**



మునుగోడు మండల పరిధిలోని సింగారం గ్రామ తాజా మాజీ సర్పంచ్ గుర్రాల పరమేష్ ఎంపి ఎన్నికల్లో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయినాను ఇప్పుడు నా వ్యక్తిగత కారణాల వల్ల కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నాను ఈ రాజీనామాకు కారణం నా వ్యక్తిగత పనులకు సమయాభావం లేనందున కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నాను

## కేరళ మోడల్ దేశానికే ఆదర్శం

### నేను నా పిల్లలు ప్రభుత్వ బడిలోనే చదువుకున్నాం.

### కేరళ ఎంపీ శివ దాసన్







**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 26:**

కేరళ వామపక్ష ప్రభుత్వం విద్య వైద్య సంస్థలను ప్రభుత్వరంగంలోనే నిర్వహిస్తూ పేద ప్రజలకు అందుబాటులో ఉంచుతుందని కేరళ వామపక్ష ప్రభుత్వ ప్రత్యమ్నాయ విధానాలు దేశానికే ఆదర్శమని కేరళ పార్లమెంట్ సభ్యులు శివదాసన్ అన్నారు . ఆదివారం ఉదయం బాగ్ లింగంపల్లి సుందరయ్య పార్క్ వాకర్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ ఆధ్వర్యంలో వాకర్స్ తో ఇంట్రాక్టివ్ సమావేశం జరిగింది. వాకర్స్ క్లబ్ ప్రెసిడెంట్ పివి నిరంజన్ రెడ్డి అధ్యక్షత వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేరళ పార్లమెంటు సభ్యులు ఎంపీ శివదాసన్, శాసనసభ్యులు శాంతా కుమారి, డీకే మురళి రాజగోపాల్ వాకర్స్ తో వాకింగ్ చేసిన అనంతరం జరిగిన మీటింగ్ లో వారు మాట్లాడారు. ఎంపీ శివదాసన్ మాట్లాడుతూ తాను ప్రాథమిక విద్య నుండి పీ హెచ్ డి వరకు నయా పైసా ఖర్చు లేకుండా ప్రభుత్వ పాఠశాలలోనే చదివానని, ప్రస్తుతం తన పిల్లలు సైతం ప్రభుత్వ పాఠశాలలోనే చదువుతున్నారని ఇది కేరళ వామపక్ష ప్రభుత్వం యొక్క ప్రత్యామ్నాయ విధానానికి నిదర్శనం అన్నారు . అక్షరాస్యతలో 100% ప్రగతి సాధించిన కేరళ దేశానికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు కేరళ



రాష్ట్రంలో ప్రతి గ్రామములో ప్రభుత్వ పాఠశాల , దవాఖాన,లైబ్రరీ ,పార్క్ జిమ్ నిర్వహిస్తున్నామని చెప్పారు ప్రభుత్వ వైద్యం ఆయుర్వేద వైద్యం ప్రతి పౌరుడికి ఉచితంగా అందుతుందన్నారు తెలంగాణలో పేదల ఇండ్ల నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇస్తే ,కేరళ ప్రభుత్వం పేదల ఇండ్ల నిర్మాణానికి 10 లక్షల రూపాయలు ఇస్తుందన్నారు. కరోనా సమయంలో ప్రజల ప్రాణాలు కాపాడటంలో కేరళ పౌర సమాజం వామపక్ష ప్రభుత్వానికి అండగా నిలిచిందన్నారు శాస్త్రీయ దృక్పథం తో కరోన ను ఎదుర్కొందని చెప్పారు వరదలు ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రజల కష్టాలలో తమ. ప్రభుత్వం ప్రజల తలలో నాలుకలాగా నిలిచిందన్నారు. కేరళ రాష్ట్రంలో మతకలహాలకు చోటు లేదన్నారు సంపూర్ణ మతసామరస్యతను అమలు చేస్తూ దేశ సమైక్యతకు బాసటగా నిలుస్తుందని చెప్పారు వాకర్స్ సంఖ్యను మరింత పెంచుతూ ప్రజల ఆరోగ్యాలకు వైద్యంతో పాటు వ్యాయామం కూడా అవసరమని చెప్పారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషనల్ గవర్నర్ లింగా ప్రకాష్, మాజీ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ వి నాగభూషణం పార్క్ వాకర్స్ క్లబ్ సెక్రటరీ మనోహర్ రెడ్డి, కోశాధికారి ఎం దశరథ్ మాజీ ఏరియావైస్ ప్రెసిడెంట్ సంపత్ రెడ్డి, ఏరియా వైస్ ప్రెసిడెంట్ సంకా మురళి కృష్ణ మాజీ ప్రెసిడెంట్లు సలిపేల రమేష్ రెడ్డి, కందూరి కృష్ణ, శైలజ మోహన్, వర్కర్స్ క్లబ్ సభ్యులు టీ స్కైలాబ్ బాబు, నిమ్మల రాజశేఖర్, ఆర్ వెంకట్రాములు, కోట రమేష్ కల్లూరి రమేష్ డా.సునీల్, రత్నాకర్ రెడ్డి కె వీరయ్య జి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ గ్రామపంచాయతీ వర్కర్స్ & ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఎన్నికైన నకిరేకంటి రాము

**- రాష్ట్ర కమిటీ మెంబర్ బందెల బిక్షం**



**రామన్నపేట వెలుతురు 1అక్టోబర్ 26**

గ్రామపంచాయతీ వర్కర్స్ & ఎంప్లాయిస్ యూనియన్ ( సిఐటియు ) రాష్ట్ర సహాయ కార్యదర్శిగా రామన్నపేట పట్టణానికి చెందిన నకరేకంటి రాము ఎన్నిక కావడం జరిగింది. మరియు రాష్ట్ర కమిటీ మెంబర్ బందెల భిక్షం గత రెండు రోజులుగా మహబూబాద్ జిల్లా గార్ల మండలంలో జరిగిన గ్రామపంచాయతీ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర మహాసభల్లో పాల్గొన్న ప్రతినిధులు రాష్ట్ర కమిటీని ఎన్నుకోవడం జరిగింది. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర నాయకత్వానికి హాజరైన ప్రతినిధి బృందానికి ధన్యవాదాలు తెలిపారు. ప్రస్తుతం నకిరేకంటి రాము యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు కొనసాగిస్తున్నారు. గ్రామపంచాయతీ కార్మికులు ఎదుర్కొనే సమస్యలపై పోరాటం చేస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని అన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు ఎన్నికల ముందు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని. పెండింగ్లో ఉన్న వేతనాలను విడుదల చేయాలని. సంక్షేమ ఆరోగ్య భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. పరిశుద్ధ కార్మికుల హక్కుల కోసం కార్మికులంతా ఏకతాటిపై సిఐటియు చేసే పోరాటాల్లో మమేకం కావాలని పిలుపునిచ్చారు.

## పలు శుభకార్యాలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**రామన్నపేట వెలుతురు న్యూస్ అక్టోబర్ 26**

మండలం పల్లివాడ గ్రామానికి చెందిన ఇప్పలపల్లి స్వామి కుమారుడి పెళ్లి రిసెప్షన్కు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. ఉత్తటూరు గ్రామానికి చెందిన కోళ్ల కిషన్ కుమార్తె ఎంగేజ్మెంట్ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. ఉత్తటూరు గ్రామానికి చెందిన జంగిలి నరసింహ కుమారుడి పెళ్లి రిసెప్షన్కు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమాలలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్ జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం ఉత్తటూరు మాజీ సర్పంచ్ కోళ్ల స్వామి పల్లివాడ మాజీ ఉపసర్పంచ్ నాంపల్లి లింగయ్య ఉత్త టూరు గ్రామ శాఖ అధ్యక్షుడు జెట్టి సైదులు నాయకులు అవనిగంటి నరసింహ, ఆవుల శ్రీధర్, బొలుగుల కృష్ణ నల్ల సైదులు పోతుల స్వామి, కళ్లెం స్వామి, మంద ఉదయ్, కర్రె శీను, మేడి రాజు, పొనుగోటి శ్రీనివాసరావు, కోళ్ల లక్ష్మణ్, లింగస్వామి, నరేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఇటువంటి దారుణ సంఘటనలు చూసినప్పుడు

**కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి తీసుకున్న బెల్ట్‌షాపుల నిషేధ నిర్ణయం ఎంత దూరదృష్టి గలది, ఎంత గొప్పది అనేది స్పష్టమవుతుంది.**

**ఇది కేవలం ఒక పరిపాలనా నిర్ణయం కాదు ప్రజల ప్రాణాలను,వారి కుటుంబాలను రక్షించే మహత్తర సంకల్పం.**

**బెల్ట్‌షాపులు కేవలం మద్యం అమ్మే కేంద్రాలు కావు అవి నేరాలకు, కుటుంబ విభేదాలకు, ఆర్థిక కష్టాలకు మూలం.**

**యువత భవిష్యత్తును మద్యం మాయలో ముంచే ఈ చీకటి గుహలు మూతబడితేనే సమాజం నిజమైన అభివృద్ధి దిశగా సాగుతుంది.**

**ఈ నిర్ణయం ప్రతి తల్లి మనసుకు ప్రశాంతతను, ప్రతి కుటుంబానికి భరోసాను, ప్రతి విద్యార్థికి ఆశను అందిస్తుంది.**

**మునుగోడు వెలుతురు అక్టోబర్ 26:**


ప్రమాదానికి కొద్ది క్షణాల ముందు పెట్రోల్ కోసం బంకులోకి వెళ్లిన శివశంకర్, ఎర్రిస్వామి

కొంపలు ముంచింది
బెల్ట్ షాపు మద్యమే!

లక్ష్మీపురం బెల్ట్‌షాపులో పూటుగా మద్యం సేవించి బైక్‌పై వెళ్లిన శివశంకర్, ఎర్రిస్వామి

- డివైడర్‌ను ఢీకొట్టి పడిపోయిన వైనం.. బైక్‌ను ఈడ్చుకెళ్లి ప్రమాదానికి గురైన బస్సు
- ఫలితంగా 19 మంది ప్రయాణికులు సజీవ దహనం
- ఇంత చేటు చేసింది మద్యమా అని దేశం యావత్తు నివ్వెరపోయిన వైనం.. మద్యం కుటుంబాలను చిదిమేస్తుందని చెప్పేందుకు ఇదే ప్రత్యక్ష నిదర్శనం
- ఊరు, వాడ, గుడి, బడి, హైవే ఏదీ అనర్హం కాదన్నట్లు వెలిసిన మద్యం, బెల్ట్ షాపులు
- రాష్ట్ర వ్యాప్తంగా వేళాపాళా లేకుండా ఎక్కడపడితే అక్కడ మద్యం లభ్యం.. 16 నెలలుగా ప్రభుత్వ పెద్దల స్వార్థానికి ఫలితమే ఈ దారుణం
- ఎర్రిస్వామిని విచారించడంతో 'మద్యం'గుట్టు రట్టు
- కావేరి బస్సు ప్రమాదంలో వెలుగులోకి సంచలన నిజం.. సోషల్ మీడియాలో వైరల్
- ఎన్‌హెచ్-44 పొడవునా మద్యం దుకాణాలు

10లో

ఈ ఫొటోలో కన్పిస్తున్న దుకాణం లక్ష్మీపురంలోని బెల్ట్‌షాపు. శివశంకర్, ఎర్రిస్వామి మద్యం కొనుగోలు చేసిన బెల్ట్‌షాపు ఇదే అని అధికారులు భావిస్తున్నారు. రాత్రింబవళ్లు తేడా లేకుండా నడుపుతున్న ఈ బెల్ట్ షాపులో ఇద్దరూ మద్యం కొని ఫుల్లుగా తాగి బైక్‌పై హైవే ఎక్కారు. ఫలితంగా పెను ప్రమాదానికి కారణమై 19 మంది సజీవ దహనానికి కారణమయ్యారు.

# సీనియర్ సిటిజన్ల హక్కుల పరిరక్షణకు టాస్కో అండగా హయత్‌నగర్‌లో ఘనంగా జిల్లా సమావేశం

**హయత్ నగర్ వెలుతురు అక్టోబర్ 26:**

హయత్‌నగర్ తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో హయత్‌నగర్ శ్రీ అయ్యప్ప దేవాలయ ప్రాంగణంలో జరిగిన సమావేశంలో రాష్ట్రంలోని 45 లక్షల వయోవృద్ధుల హక్కుల పరిరక్షణకు టాస్కో నిరంతరం కృషి చేస్తుందని రాష్ట్ర టాస్కో అధ్యక్షుడు పి. నర్సింహరావు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జిల్లా అధ్యక్షుడు మధుసూదనరావుతో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

చట్ట పరిరక్షణపై అవగాహన

వయోధికుల హక్కుల పరిరక్షణ కోసం అమలులో ఉన్న 2007 చట్టం అమలు విషయంలో సందేహాలు, సమస్యలకు తగు పరిష్కారాలు అందించేందుకు టాస్కో ఎల్లప్పుడూ ముందుంటుందని నర్సింహరావు చెప్పారు. ఉపాధ్యక్షులు ప్రతాప్ రెడ్డి, రాపోలు నర్సయ్య, ప్రధాన కార్యదర్శి పీవీఎస్ చౌదరి, హయత్‌నగర్ మండల అధ్యక్షుడు నక్క దర్శన్ గౌడ్, జిల్లా అధ్యక్షులు సత్తయ్య గౌడ్ తదితరులు వయోవృద్ధులకు చట్టపరమైన అవగాహన కల్పించారు.

పోలీసుల సహకారం – 'గోల్డెన్ హ్యాండ్ స్కీమ్'

ముఖ్య అతిథిగా పాల్గొన్న హయత్‌నగర్ సీఐ నాగరాజు గౌడ్ మాట్లాడుతూ ఒంటరిగా ఉన్న వృద్ధుల భద్రత కోసం గోల్డెన్ హ్యాండ్ స్కీమ్ అమలులో ఉందని, తమ ప్రాంతాల్లో ఉన్న వృద్ధ దంపతులను పోలీసులు పర్యవేక్షించి సహాయం చేస్తారని తెలిపారు. రాష్ట్ర టాస్కో అధ్యక్షుడు పి నరసింహ రావు మాట్లాడుతూ సీనియర్ సిటిజన్లకు కొన్ని సూచనలు...

ప్రతి సీనియర్ సిటిజన్ దగ్గర :
పోలీస్ స్టేషన్ నెంబర్
కుటుంబ సభ్యుల ఫోన్ నెంబర్లు
మెడికల్ షాపుల నెంబర్లు ఉండేలా డైరీ మెయింటైన్ చేయాలని సూచించారు.




పిల్లలు పోషణ ఇవ్వకపోతే మీసేవలో ఆర్డీఓ దగ్గర ఫిర్యాదు చేయొచ్చని తెలిపారు.

సినియర్ సిటిజన్లకు ప్రభుత్వ సౌకర్యాలు

రంగారెడ్డి జిల్లా టాస్కో అధ్యక్షులు మధుసూదనరావు మాట్లాడుతూ
జీహెచ్ఎంసీ పరిధిలో డే కేర్ సెంటర్లకు ప్రతినెల ?6,000 సహాయం
ఫర్నిచర్ కోసం 50,000 నిధులు
గ్రామాల్లో వయోవృద్ధుల భవనాలకు సర్పంచులు, ఎమ్మెల్యేల సహకారం
అదే విధంగా పేద వృద్ధులు ప్రభుత్వ, ప్రైవేట్ వృద్ధాశ్రమాల్లో చేరే అవకాశాలపై వివరాలు తెలిపారు.

ఉత్తమ సేవలకు ఘన సత్కారం

80 ఏళ్లు దాటిన నరసింహ చారిని అంకితభావంతో చూసుకుంటున్న కుమారుడు, కోడల ప్రేమను ప్రత్యేకంగా గుర్తించి జిల్లా ఉపాధ్యక్షులు ఎం. సత్తయ్య గౌడ్ వారు వేదికపై ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టాస్కో రాష్ట్ర అధ్యక్షులు పి.నర్సింహరావు, ఉపాధ్యక్షులు పి. ప్రతాపరెడ్డి, మధుసూధన రావు, రాపోలు నర్సయ్య, ప్రధాన కార్యదర్శి పీవీఎస్ చౌదరి, ఉపాధ్యక్షురాలు సావిత్రి, కార్యదర్శులు, వి.ఎస్ మంగేష్, విజయలక్ష్మి, సాంబశివరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి సత్యనారాయణ రావు, వెంకటయ్య గౌడ్, ప్రకాష్ రావు, సభ్యులు బి. శ్రీ రాములు, హయత్ నగర్ శాఖ అధ్యక్షులు నక్క దర్శన్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు ఎం.సత్తయ్య గౌడ్ స్నేహ భారతి ఆర్గనైజర్ దాసు గౌడ్, యాదయ్య ఘనంగా సత్కరించారు. వివిధ మండలాల నుండి వచ్చిన మోయినాబాద్ అధ్యక్షుడు పాండు గౌడ్, రాజేంద్రనగర్ అధ్యక్షుడు వేణు వందనం తదితరులు పాల్గొన్నారు. సమావేశాన్ని విజయవంతం చేసిన సభ్యులకు నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు.

# వాడ వాడ న మరో గ్రంథాలయ ఉద్యమం విస్తరించాలి

## పార్కుల్లో పుస్తక పఠనం విజయవంతం

**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 26:**

రెండు తెలుగు రాష్ట్రాల్లో నేడు గ్రంథాలయ ఉద్యమం నెల నెల కార్యక్రమాలలో భాగంగా వివిధ ప్రాంతాల్లో పార్కుల్లో పుస్తక పఠనోత్సవం విజయవంతంగా సాగింది హైదరాబాదులోని ఇందిరాపార్క్ లోపల ప్రముఖ కవులు రచయితలు పుస్తక ప్రచురణ సంస్థలు ప్రచురణ కర్తలు రచయిత్రుల ఆధ్వర్యంలో 10 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 వరకు విజయవంతంగా పుస్తక పఠనం కవితోత్సవం జరిగింది. పార్కులోని అనేకమంది పిల్లలను ప్రభావితం చేస్తూ 9వ తరగతి చదువుతున్న గ్రంథాలయ లను స్థాపిస్తున్న బాల ఉద్యమకారిణి చిన్నారి ఆకర్షణ పార్కులోని పిల్లలను రచయితలను ఉద్దేశించి మాట్లాడుతూ తాను పుస్తకం చదవకుండా నిద్రపోనని పుస్తకం చదివితే మానసిక ప్రశాంతత ఉంటుందని జీవితంలో ఎదుగుదల ఉంటుందని పిల్లలు బాగా చదివి ఎదగాలని అందుకోసమే తాను వివిధ ప్రాంతాల్లో గ్రంథాలయాలు నెలకొల్పుతున్నానని ఆకర్షణ అన్నది. పుస్తకాలను ప్రేమించాలని పుస్తకాలను చదవాలని చదివితేనే పిల్లలైనా సమాజమైనా ఎదుగుతుందని ప్రముఖ కవి యాకుబ్ అన్నారు. ప్రముఖ సాహిత్య విమర్శకులు రచయిత ఏకే ప్రభాకర్ మాట్లాడుతూ చదివే పిల్లల కోసం సెల్ కు దూరంగా సాహిత్యాన్ని పరిచయం చేయడానికి చేపట్టిన మరో గ్రంథాలయ ఉద్యమాన్ని విజయవంతం చేయాలని కవులకు రచయితలకు పుస్తక ప్రేమికులకు విజ్ఞప్తి చేశారు. ఆంధ్ర ప్రాంతంలో ఒంగోలులో మరో గ్రంథాలయ ఉద్యమాన్ని కొనసాగిస్తున్న మంచికంటి వెంకటేష్ తెలంగాణలో ఉద్యమాన్ని అన్ని ప్రాంతాలకు విస్తరింప చేయాలన్నారు. కవి రచయిత భూపతి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బాలోత్సవాల ద్వారా పిల్లలో పుస్తక పఠనం 6,7 తేదీల్లో పది వేల మంది విద్యార్థులతో కలిసి పుస్తకం ప్రాధాన్యత వివరిస్తామని అన్నారు.





పాఠశాలలో కళాశాలలో గ్రంథాలయాలు నెలకొల్పుతూ విద్యార్థులచే ప్రతిరోజు పుస్తక పఠనం చేయించాలని మరో గ్రంథాలయ ఉద్యమ ప్రచారకులు కస్తూరి ప్రభాకర్ అన్నారు. బండారు విజయ నేతృత్వంలో జరిగిన కవి సమ్మేళనం లో గిరిజ, క్రాంతి నల్లూరి,రేణుక అయోల , దేశరాజు, మందరపు హైమావతి, రామ్మోహన్ రాజు మోత్కూరు శ్రీనివాస్ భీమర్జున్ భార్గవ్, ప్రశాంతి జయసూర్య ,సి ఎస్ రెడ్డి, సైక్రియాటిస్ట్ సౌదామిని పార్కు సందర్శకులు విద్యార్థిని విద్యార్థులు అనేకమంది కవితల్ని రచనలను చదివి వినిపించడం గ్రంథాలయ ఉద్యమానికి స్ఫూర్తినిచ్చింది. గ్రంథాలయాలలో పిల్లల విభాగాలను ఏర్పాటు చేసి పిల్లల కార్యక్రమాలు కూడా నిర్వహించాలి.

పిల్లల పుస్తకాలను ఎక్కువ సంఖ్యలో కొనుగోలు చేయాలి ప్రభుత్వ గ్రంథాలయాలను పాఠశాలలకు అనుసంధానం చేయాలి. పిల్లలను గ్రంథాలయాలకు తీసుకువెళ్లాలి వంటి ఉద్యమ లక్ష్యాలుగా గ్రంథాలయ ఉద్యమం పనిచేయాలని వచ్చేనెల కార్యక్రమంలో భాగంగా రెండు రాష్ట్రాలలో యూనివర్సిటీ సందర్శన కార్యక్రమంగా నిర్ధారించుకొని కార్యక్రమాన్ని ముగించడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన అమ్మాయి ఆకర్షణ సతీష్ 14 సంవత్సరాలు నేటికీ 24 గ్రంథాలయాలు స్థాపించి 25 వ గ్రంథాలయం ప్రారంభానికి సిద్ధమైన ఆకర్షణ సతీష్ పాల్గొన్నారు

# హస్తకళలు అద్భుతం ఫోటోలు

**కొయ్యలగూడెం లో ప్రకృతి రంగుల అద్దకాన్ని పరిశీలిస్తున్న నార్వే దేశీయుడు లాస్ నీల్సన్, ఫ్యాషన్ డిజైనర్ స్వాతి భింతే**

**మల్కాపురంలో ప్రాచీన హస్తకళల వస్త్రాలను పరిశీలిస్తున్న**

**మల్కాపురం లో వెదురుతో తయారుచేసిన వస్తువులను పరిశీలిస్తున్న నార్వే దేశీయుడు**




**చౌటుప్పల్ వెలుతురు అక్టోబర్ 26:**

ప్రకృతి రంగుల చేనేత వస్త్రాలు, ప్రాచీన హస్తకళలు, వెదురుతో తయారుచేసిన వస్తువులు అద్భుతంగా ఉన్నాయని నార్వేకి చెందిన లార్స్ నీల్సన్, ఫ్యాషన్ డిజైనర్ స్వాతి బింటే ప్రశంసించారు. చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం లో జాతీయ పురస్కార గ్రహీత దుద్యాల శంకర్ ఇంటిని సందర్శించారు. ప్రకృతి నుంచి సేకరించిన మూలికలతో వస్త్రాలకు రంగులు అద్దే ప్రక్రియను, మగ్గంపై వస్త్రాలను నేసే విధానాన్ని వారు పరిశీలించారు. దండు మల్కాపురంలోని టెక్స్టైల్ పార్కులో ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ కే కృష్ణమూర్తి నెలకొల్పిన హస్తకళల వర్క్ షాప్ మినీ క్రాఫ్స్ ను సందర్శించారు. ప్రాచీన చేనేత హస్తకళలైన బాతిక్ బ్లాకు స్క్రీన్ టై అండ్ డై పద్ధతుల్లో నేటి తరానికి అనుగుణంగా తయారు చేస్తున్న కాటన్ వస్త్రాలను పరిశీలించారు. మరుగున పడిపోతున్న ప్రాచీన కళలను వెలికి తీసి పూర్వ వైభవం తేవడానికి కృషి చేస్తున్న కృష్ణమూర్తిని వారు అభినందించారు.





వెదురుతో ఇళ్లను నిర్మించడంతోపాటు వివిధ రకాలుగా కళాకారుడు శ్రవణ్ తయారుచేసిన వినిమయ వస్తువులను వారు పరిశీలించారు. ప్రకృతికి నష్టం కలిగించకుండా చెట్లను నరకకుండా వెదురుతో నిత్యవసర వస్తువులు కళాఖండాలు సృష్టిస్తూ పర్యావరణానికి ఎంతో మేలు చేస్తున్న శ్రవన్ ను వారు అభినందించారు.

# జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో పాల్గొన్న బీజేపీ యువ నాయకుడు రమేష్ రెడ్డి....



**జహీరాబాద్ వెలుతురు అక్టోబర్ 26:**
యువ నాయకుడు, రైతు, సంగారెడ్డి జిల్లా జహీరాబాద్%-%2 బిజెపి పట్టణ అధ్యక్షుడు రమేష్ రెడ్డి బసంతపూర్ జూబ్లీ హిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నిక ప్రచారంలో బిజెవైఎమ్ (%దీజీవీ%) తో కలిసి పాల్గొన్నారు. ప్రచారాన్ని పయాల్ శంకర్, ఎమ్మెల్యే నేతృత్వంలో, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు గణేష్ కుందే మరియు బీజేవైఎం ప్రతినిధి శివ శంకర్ తో కలిసి నిర్వహించారు. యువత, స్థానికులతో మాట్లాడి వికాసం, పారదర్శకత, ప్రజాకేంద్రిత పాలనకు బిజెపి సందేశాన్ని వివరించారు. ఈ సందర్భంగా రమేష్ రెడ్డి మాట్లాడుతూ, బిజెపి పురోగతి, జవాబుదారీతనం మరియు ప్రజా-కేంద్రీకృత నాయకత్వంపై దృష్టి పెట్టడం ద్వారా యువతను ప్రేరేపిస్తూనే ఉందని నొక్కి చెప్పారు. తెలంగాణ అంతటా పార్టీని బలోపేతం చేయడంలో యువ ఓటర్లు చురుకైన పాత్ర పోషించాలని ఆయన పిలుపునిచ్చారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బిజెపికి పెరుగుతున్న మద్దతును ప్రతిబింబిస్తూ ఈ ప్రచారానికి పౌరులు మరియు బిజెవైఎం సభ్యుల నుండి ఉత్సాహభరితమైన స్పందన లభించింది.ం

# దొడ్డికొమురయ్య విగ్రహం వద్ద డాక్టర్ రేట్ అవార్డ్ అందుకున్న డాక్టర్ ఓంప్రకాశ్ డాక్టర్ విట్ఠల్ సర్వేర్ పోచన్నకి సన్మానం



**వెలుతురు నారాయణఖేడ్ అక్టోబర్ 26 :**
సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ కురుమ సంఘం ఆధ్వర్యంలో దొడ్డికొమురయ్య విగ్రహం వద్ద డాక్టర్ రేట్ అవార్డ్ అందుకున్న డాక్టర్ ఓంప్రకాశ్ డాక్టర్ విట్ఠల్ సర్వేర్ పోచన్న గారికి సన్మానం చేశారు ఇసందర్భంగా నారాయణఖేడ్ కురుమ సంఘం అధ్యక్షులు లొండే నర్సింలు మాట్లాడుతూ మారుమూల నారాయణఖేడ్ ప్రాంతం నుడి కురుమ సామాజికవర్గం నుండి ఇద్దరికి డాక్టర్ రేట్ రావడం గర్వకారణం డాక్టర్ ఓం ప్రకాష్ గ్లోబల్ యూనివర్సిటీ నుండి ఓయూ నుండి డాక్టర్ విట్ఠల్ గారికి గౌరవ డాక్టరేట్ అవార్డును అందజేశారు రాష్ట్రంలో రక్తదానం, ఆహార దానం, పేద విద్యార్థులకు ఉచిత విద్య వంటి ఉత్తమ సామాజిక సేవలు అందించినందుకు ఆయనకు జ్యలిస్ట్ గా ఓయూ నుండి విట్ఠల్ గారికి గౌరవం ఈ అవార్డును అందుకున్నారు అని కొని అడ్యారు అనంతరం నారాయణఖేడ్ కురుమ సంఘం ఆధ్వర్యంలో సన్మానం చేసి పులమాలతో సత్కరిచారు కార్యాక్రమంలో పెద్దలు జిల్లా ఉపాధ్యక్షుడు మల్గొండ నారాయణఖేడ్ తాలూకా యువత అధ్యక్షుడు వెంకట్ మనూర్ మండల అధ్యక్షుడు మల్లేష్ నారాయణఖేడ్ మండల యువత అధ్యక్షుడు జైపాల నాగల్గిద్ద మండల యువత అధ్యక్షుడు భీమన్న తాలూకా కార్యదర్శి ప్రభు గోల్డ్ తాలూకా యువత కార్యదర్శి భూమేష్ నిజాంపేట్ యువత అధ్యక్షుడు పోచయ్య బాణపురం మణిక్ నిజాంపేట్ ఎక్స్ ఎంపీటీసీ మోహన్ నాయక్ మనూర్ మల్లేష్ శెంకర్ నాయక్ కొత్తపల్లి మల్లేష్ సేనిగ్యారం సాయన్న సతెగామ నర్సింలు విట్ఠల్ తుర్కపల్లి తదితరులు పాల్గొన్నారు.

# అనుభవమంటప ఉత్సవాలను జయప్రదం చేయండి మహాలింగ స్వామి



**వెలుతురు నారాయణఖేడ్ అక్టోబర్ 26 :**
సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ నవంబర్ 29, 30 తేదీల్లో బసవకళ్యాణంలో జరగనున్న అనుభవమంటప ఉత్సవాలను జయప్రదం చేయాలని మహాలింగ స్వామి భక్తులను కోరారు. ఆదివారం నారాయణఖేడ్ మున్సిపల్ పరిధిలోని బసవ మంటపంలో ఉత్సవాల కరపత్రాలను స్వామి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ బసవేశ్వర ఆశయాలను కొనసాగిస్తూ ఆయన బోధనల ప్రకారం జీవించడం ద్వారానే సమాజంలో నిజమైన మార్పు వస్తుంది అని భక్తులకు సూచించారు. డాక్టర్ బసవలింగ పట్టదేవరు ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ వేడుకలకు కర్ణాటక రాష్ట్ర గవర్నర్, ముఖ్యమంత్రి తదితర ప్రముఖులు ముఖ్య అతిథులుగా హాజరవనున్నారని స్వామి పేర్కొన్నారు. నారాయణఖేడ్ నియోజకవర్గం నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత సమాజ నాయకులు శంకర్ పటేల్, సంగుశెట్టి, శివకుమార్ పాటిల్, ప్రతాప్, అశోక్, రాజు రాజప్ప తదితరులు పాల్గొన్నారు.



# వివాహ వేడుకల్లో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు

జహీరాబాద్ వెలుతురు అక్టోబర్ 26:
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం ఝరాసంగం మండలంలోని కుప్పా నగర్ గ్రామానికి చెందిన గొల్ల శివన్న కుమారుని వివాహ వేడుకల్లో జహీరాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. నూతన వధువు-వరుకు వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, కోహీర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వెంకటేశం, నర్సిములు, మాజీ జడ్పీటీసీ పండరినాథ్ లక్ష్మణ్, మాణిక్యం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# జహీరాబాద్‌లో పేకాట స్థావరంపై దాడి.. 11 మంది పేకాటరాయుళ్ల అరెస్ట్



**జహీరాబాద్ వెలుతురు అక్టోబర్ 26:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణ పోలీసులు, 25 అక్టోబర్ 2025న జహీరాబాద్ పరిధిలోని ఆర్య నగర్ కాలనీ ఇంటి నంబర్ : 3-3-118లోని మంగలి దత్తు ఇంటి వద్ద పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందుకొని జహీరాబాద్ టౌన్ సబ్-ఇన్స్పెక్టర్ కె. వినయ్ కుమార్ తమ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. పోలీసులు దాడి చేసినప్పుడు పేకాటరాయుళ్ళు అక్కడి నుంచి పారిపోవడానికి ప్రయత్నించగా, వారిని పోలీసులు పట్టుకుని అరెస్ట్ చేశారు.

వారి వద్ద నుండి రూ. 59,500 నగదు మరియు 52 పేకాట ముక్కలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా జహీరాబాద్ టౌన్ సబ్-ఇన్స్పెక్టర్ కె. వినయ్ కుమార్ మాట్లాడుతూ, ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్య తప్పనిసరిగా తీసుకోబడుతుందని హెచ్చరించారు.

# ఇందిరమ్మ ఇండ్లకు అధికారుల నిర్లక్ష్యంతో అందని ప్రత్యేక ప్రోత్సాహకాలు

## ప్రభుత్వ లక్ష్యాన్ని పూర్తిగా నీరుగారుస్తున్న అధికారులు...

జహీరాబాద్ వెలుతురు అక్టోబర్ 26:
తెలంగాణ రాష్ట్రంలో పేదవారికి గృహ నిర్మాణాలను ప్రోత్సహించడానికి ప్రభుత్వం 'ఇందిరమ్మ ఇళ్ల' ప్రాజెక్టును విజయవంతంగా అమలు చేస్తున్నప్పటికీ, జహీరాబాద్ నియోజకవర్గంలో లబ్ధిదారులు ఇసుక, సిమెంట్ వంటి ముడి సరుకులు అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతి గృహానికి ఐదు లక్షల రూపాయల ప్రోత్సాహకంతో పాటు, ప్రభుత్వం చౌక ధరలో ఇసుకను మంజూరు చేయడానికి ప్రయత్నించినప్పటికీ, కొంతమంది దళారులు మరియు స్థానిక అధికారులు కలసి ఇసుక డంప్ చేయకుండా నిర్లక్ష్యం చూపుతున్నారు. ఈ కారణంగా,





జహీరాబాద్ లోని లబ్ధిదారులు తమ దగ్గర ఉన్న నగలను కూడా అమ్మి, గృహ నిర్మాణానికి ప్రయత్నిస్తున్నారు. ముడిసరుకుల లభ్యత లేకపోవడంతో కొన్ని ఇళ్ల నిర్మాణం నిలిచిపోయింది. స్థానిక నాయకులు పి. రాములు, జాగో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఈ సమస్యపై ప్రభుత్వం స్పందించి, లబ్ధిదారులకు అన్ని రకాల ముడి సరుకులు అందించాలంటూ ప్రత్యేకంగా కోరుతున్నారు. ప్రభుత్వం ఈ సమస్యను వెంటనే పరిష్కరించి, అన్ని లబ్ధిదారులకు పూర్తి స్థాయి ఇందిరమ్మ ఇళ్లను నిర్మించడానికి కట్టుబడి ఉండాలని కోరుతున్నారు. ఇలాంటివి నెరవేర్చడం ద్వారా ప్రభుత్వం లక్ష్యాలను పూర్తి చేయడమే కాక, ప్రజల నమ్మకాన్ని పెంపొందించగలదని వారు పేర్కొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్లో ఉన్న వేతనాలు బిల్లులు వెంటనే చెల్లించాలి

**- మూడు వేల వేతనాన్ని కూడా ప్రతినెలా ఇవ్వరా...**

**- సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మహిపాల్...**

**జహీరాబాద్ వెలుతురు అక్టోబర్ 26:**
ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం కింద భోజనాలు వండి, వడ్డించి పెడుతున్న కార్మికులకు కనీసం ప్రతి నెల వేతనాలు బిల్లులు కూడా చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైనది కాదని తక్షణమే వేతనాలు, బిల్లులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆదివారం నాడు శ్రామిక భవన్లో జహీరాబాద్ ఏరియా మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ విస్తృత సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మహిపాల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్న మహిపాల్ మాట్లాడుతూ -,,ఈ పథకంలో పేద మహిళలు మాత్రమే పనిచేస్తారని, సరుకులు తేవడానికి కార్మికులు తమ బంగారం వస్తువులను సైతం కుదువ పెట్టి పనులు చేస్తున్నారనీ అయినా రాష్ట్ర ప్రభుత్వానికి ఏమాత్రం కనికరం లేకుండా పోవడం సరయింది కాదని అన్నారు. ఇప్పటికే రెండు నెలలుగా బిల్లులు వేతనాలు పెండింగ్లో ఉండడంతో




తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తక్షణమే విడుదల చేయాలని లేని పక్షంలో ఆందోళన తీవ్రతరం చేస్తామని అన్నారు. ఇచ్చే మూడు వేల వేతనం కూడా ప్రతినెలా ఇవ్వకపోవడం ఇదేం దౌర్భాగ్యమైన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. సమావేశంలో మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ వివిధ మండలాల నాయకులు సావిత్రమ్మ, బేగంబి, లక్ష్మమ్మ, కిష్టమ్మ, సుగుణమ్మ, నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బాలయ్య ఒంటరి

**అనంతపురం, అక్టోబరు 26, ( వెలుతురు)**
నందమూరి బాలకృష్ణ కేవలం సినీ హీరో మాత్రమే కాదు. సాక్షాత్తూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ తనయుడు. హిందూపురం శాసనసభ్యుడు. మూడు సార్లు హిందూపురం ఎమ్మెల్యేగా గెలిచిన నందమూరి బాలకృష్ణకు టీడీపీ నేతలు అండగా నిలవడం లేదా? అంటే లేదనే అంటున్నారు. అందులోనూ టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబుకు నందమూరి బాలకృష్ణ వియ్యంకుడు. అలాగే పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ కు పిల్లనిచ్చిన మామ. ఇన్ని ట్యాగులున్న బాలయ్యకు అండగా నిలబడేందుకు టీడీపీలో ఏ ఒక్కరూ ముందుకు రాకపోవడంపై నందమూరి బాలకృష్ణ అభిమానుల్లో పెద్దయెత్తున చర్చ జరుగుతుంది. టీడీపీలోనూ అదే చర్చ నడుస్తుంది. కారణమయ్యాయటఇటీవల అసెంబ్లీ సమావేశాల్లో... ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో నందమూరి బాలకృష్ణ అప్పట్లో రాజకీయాల్లో కలకలం రేపాయి. జగన్ ను సైకోగాడంటూ.. చిరంజీవిపైన వ్యాఖ్యానించడంతో కూటమి పార్టీల్లోనే ఇబ్బందులు వచ్చే అవకాశముందని భావించి చంద్రబాబు అలెర్ట్ అయ్యారు. హైదరాబాద్ లో ఆరోగ్యం బాగాలేక నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న పవన్ వద్దకు వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ చేత అసెంబ్లీలో తాను చేసిన వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించి కొంత నష్ట నివారణ చర్యలు చేపట్టారు. అప్పుడు కూడా నందమూరి బాలకృష్ణకు అండగా నిలుస్తూ ఎవరూ మాట్లాడలేదు. ఒక్క సీనియర్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాత్రమే బాలకృష్ణకు అండగా నిలిచారు... తాజాగా నందమూరి బాలకృష్ణపై వైసీపీ అధినేత జగన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీకి బాలకృష్ణ తాగి వచ్చాడంటూ జగన్ చేసిన వ్యాఖ్యలు బాలయ్య ఫాన్స్ ను ఆగ్రహానికి గురి చేశాయి. కల్తీ మద్యం పైన, ఇతర విషయాలపై జగన్ మాట్లాడిన వాటికి మాత్రం మంత్రులు, టీడీపీ నేతలు రియాక్ట్ అయ్యారు కానీ, బాలకృష్ణ వ్యవహారంలో మాత్రం ఎవరూ వేలు పెట్టే సాహసం చేయలేదు. నందమూరి బాలకృష్ణపై అంతటి తీవ్రస్థాయిలో కామెంట్స్ చేస్తే ఎందుకు టీడీపీ నేతలు అండగా నిలబడలేదన్నది బాలకృష్ణ ఫ్యాన్స్ మాత్రం వర్రీ అవుతున్నారు. నందమూరి బాలకృష్ణ పార్టీ కోసం ఇంత కష్టపడుతున్నప్పటికీ ఆయనను విమర్శించినా ఏ ఒక్కరూ రియాక్ట్ కాకపోవడం వెనక బలమైన కారణం ఉండి ఉంటుందంటున్నారు. చంద్రబాబు, లోకేశ్ విదేశీ పర్యటన నుంచి వచ్చిన తర్వాత మాత్రమే దీనిపై క్లారిటీ ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## మద్యం తాగొచ్చారా...

బాలకృష్ణ గురించి చెప్పనవసరం లేదు. ఆయన తన మనసులో ఉన్న మాటనే చెబుతారు. ఏది ఉంచుకోరు కూడా. మొన్నటికి మొన్న జగన్మోహన్ రెడ్డిని అసెంబ్లీలోనే ఉతికి ఆరేశారు. వాడు సైకో గాడు అంటూ చాలా తేలిగ్గా తీసుకొని మాట్లాడారు. సినీ పరిశ్రమను అగౌరవపరిచారు అంటూ చెప్పే క్రమంలో చిరంజీవి ప్రస్తావన తీసుకురావడంతో.. జగన్మోహన్ రెడ్డి పై బాలకృష్ణ కామెంట్స్ పక్కకు వెళ్లిపోయాయి. అయితే బాలకృష్ణను మాత్రం జగన్మోహన్ రెడ్డి మరిచిపోలేకపోతున్నారు. తనను సైకో గాడు అంటూ చాలా తేలిగ్గా తీసుకోవడాన్ని తట్టుకోలేకపోతున్నారు. జగన్ ఇటీవల ప్రెస్ మీట్ లో అది స్పష్టంగా తెలుస్తోంది. బాలకృష్ణ అసెంబ్లీకి తాగి వచ్చాడు అంటూ జగన్మోహన్ రెడ్డి వ్యాఖ్యానించారు. తద్వారా బాలకృష్ణపై ఏ రేంజ్ లో ఆయనకు కోపం ఉందో అర్థం అవుతుంది.జగన్మోహన్ రెడ్డి నందమూరి బాలకృష్ణకు పెద్ద అభిమాని అని అంతా చెబుతారు. రాజకీయాల్లోకి రాక మునుపు బాలకృష్ణ అభిమాన సంఘం ప్రతినిధిగా ఉండేవారని ఒక ప్రచారం ఉంది. పైగా బాలకృష్ణ విషయంలో రాజశేఖర్ రెడ్డి సాయం చేశారని.. జగన్మోహన్ రెడ్డికి సాఫ్ట్ కార్నర్ ఉందని వైసీపీ నేతలు తరచూ చెబుతుంటారు. కానీ మొన్నటి అసెంబ్లీ ఎపిసోడ్లో బాలకృష్ణ సినిమాల్లో విలన్లపై డైలాగ్ కొట్టినట్టే.. జగన్మోహన్ రెడ్డిని ఇచ్చి పడేశారు. ఎవడు ఆ సైకో గాడా అంటూ తేలిగ్గా మాట్లాడారు. సినీ పరిశ్రమ పెద్దలు నాటి సీఎం జగన్ ను తనను రమ్మన్నారని.. కానీ తాను వెళ్లలేదని.. ఆ సైకో గాడిని కలిసేందుకు తనకు ఇష్టం లేదని తేల్చి చెప్పినట్లు చెప్పారు బాలకృష్ణ. ఎవరో వెళితే జగన్ తగ్గారన్నది తప్పు అని.. అందులో ఎంత మాత్రం నిజం లేదని తేల్చి చెప్పారు. దీంతో మెగాస్టార్ చిరంజీవి పై బాలకృష్ణ ఏదేదో అన్నారని సోషల్ మీడియాలో ప్రచారం నడిచింది. చిరంజీవి స్పందించడంతో అదే హైలెట్ అయింది.అయితే అదే రోజు శాసనసభకు బాలకృష్ణ మందు తాగి వచ్చారని తాజాగా ఆరోపించారు జగన్మోహన్ రెడ్డి. మద్యం తాగి వచ్చిన వ్యక్తికి శాసనసభలో అనుమతిస్తారా? అంటూ విలేకరుల సమావేశంలో ప్రశ్నించారు. దీంతో బాలకృష్ణ వ్యాఖ్యలతో జగన్మోహన్ రెడ్డి హర్ట్ అయినట్లు తెలుస్తోంది. వాస్తవానికి బాలకృష్ణ ఎపిసోడ్ లో చిరంజీవి ద్వారా పొలిటికల్ మైలేజీ పొందాలని వైసీపీ భావించింది. కానీ ఆ ప్రయత్నాలు పెద్దగా వర్కౌట్ కాలేదు. ఇటీవల కందుకూరు నియోజకవర్గంలో జరిగిన హత్యను సైతం అలానే వినియోగించుకోవాలని చూశారు. కమ్మ, కాపు కులాల మధ్య.. నేతల మధ్య.. వ్యక్తుల మధ్య ఏ చిన్నపాటి పరిణామాలు జరిగిన తమకు అనుకూలంగా మలుచుకోవాలని చూస్తోంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ. అది జగన్ మాటల్లో సైతం అర్థమవుతోంది. కమ్మ సామాజిక వర్గం పై ఆశలు వదులుకున్న జగన్ ఇప్పుడు కాపుల విషయంలో మాత్రం జాగ్రత్త పడుతున్నారు. అందుకే మరోసారి బాలకృష్ణ ఎపిసోడ్ను గుర్తుచేసి చిరంజీవి అభిమానులను, కాపు సామాజిక వర్గం అభిమానాన్ని పొందాలని ప్రయత్నిస్తున్నారు. అయితే జగన్ చేసిన వ్యాఖ్యలపై బాలకృష్ణ ఎలా స్పందిస్తారో చూడాలి.

## ఇంటర్ విద్యావిధానంలో కొత్త మార్పులు




**హైదరాబాద్, అక్టోబరు 26, ( వెలుతురు)**

తెలంగాణలో రేవంత్ ప్రభుత్వం ప్రభుత్వ విద్య బలోపేతానికి అనేక చర్యలుచేపడుతోంది. ఇప్పటికే పాఠశాల విద్యలో అనేక మార్పులు చేసింది. హాజరు శాతం పెంచేలా ఫేషియల్ రికగ్నిషన్ యాప్ ప్రవేశపెట్టింది. ఉపాధ్యాయుల దుమ్మాకు చెక్ పెట్టింది. ఇంటర్మీడియెట్‌లోనూ సంస్కరణలు మొదలు పెట్టింది. ఇప్పటికే పెరెంట్ టీచర్ సమావేశాలు నిర్వహించాలని ఆదేశించింది. తాజాగా ప్రాక్టికల్ పరీక్షలు ఫస్ట్ ఇయర్ నుంచే అమలు చేయాలని నిర్ణయించింది. ఎంపీసీ గ్రూప్‌లో భౌతిక, రసాయనశాస్త్రాల ప్రాక్టికల్స్‌కు 15o15 మార్కులు ఉంటాయి. బైపీసీ గ్రూప్‌లో నాలుగు సబ్జెక్టులకు 120 మార్కులు.. వాటిని కూడా సగం, సగం పద్ధతిలో కేటాయిస్తారు. ఈ మార్పుతో విద్యార్థులు ల్యాబ్‌లలో తరగతులు ప్రారంభ దశ నుంచే అనుభవమేర్చుకోగలరని అధికారులు భావిస్తున్నారు.మార్కెట్ ధోరణులకు అనుగుణంగా కొత్త ఏసీఈ (అకౌంటెన్సీ, కామర్స్, ఎకనామిక్స్) గ్రూప్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఇప్పటి వరకు ఉన్న సీఈసీ గ్రూప్‌లో సివిక్స్ స్థానంలో ఎకౌంటెన్సీని తీసుకురావడం ద్వారా విద్యార్థులకు వాణిజ్య రంగంలో మరిన్ని అవకాశాలు లభిస్తాయని అధికారులు స్పష్టం చేశారు.ప్రస్తుతం తెలంగాణ ఇంటర్ సిలబస్ జాతీయ ప్రమాణాల కంటే విస్తారంగా ఉండటంతో, దానిని ఎన్సీఈఆర్టీ ప్రమాణాలకు సమానంగా కుదించాలని నిర్ణయించారు. ముఖ్యంగా గణితం, భౌతిక శాస్త్రం, రసాయనశాస్త్రం సబ్జెక్టుల్లో కొంతభాగం తొలగించనున్నారు. తద్వారా విద్యార్థులపై పరీక్షల భారం తగ్గుతుందని భావిస్తున్నారు.టెక్నాలజీ సమన్వయాన్ని పెంచేందుకు ప్రతి పుస్తకంలో క్యూఆర్ కోడ్ ముద్రించనున్నారు. విద్యార్థులు దాన్ని స్కాన్ చేసి సంబంధిత విషయాలపై అదనపు వీడియోలు, వివరణలు తెలుసుకోవచ్చును. ఇది విద్యార్థులు, ఉపాధ్యాయులు రెండువర్గాలకు కూడా సమయోచిత మార్గదర్శకంగా ఉపయోగపడనుంది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన ఈ సంస్కరణలు పరీక్షా వ్యవస్థలో సార్వత్రిక మార్పుకు నాంది. “ఒక్కసారి పరీక్ష, జీవితాంతం ఫలితం” అనే పాత ధోరణి నుంచి బయటపడుతూ, నిరంతర అంచనా – ప్రాక్టికల్ పరిజ్ఞానం – టెక్నాలజీ ఆధారిత అధ్యయనంపై ఇంటర్ విద పునర్నిర్మాణం దిశగా అడుగులు వేస్తున్నట్లు విద్యావేత్తలు భావిస్తున్నారు.

## కవితపై భూ కబ్జా ఆరోపణలు




**రంగారెడ్డి, అక్టోబరు 26, ( వెలుతురు)**

బీఆర్ఎస్ పార్టీ నుంచి బయటకు వచ్చి జాగృతి పేరుతో రాజకీయం కాని రాజకీయం చేస్తున్న కవిత నాలుగు నెలల పాటు జనంలో ఉండేందుకు జనం బాట కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నారు. ఈ సమయంలో ఆమెపై సంచలన ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. కవిత, ఆమె భర్త వేల కోట్ల విలువైన భూమిని కబ్జా చేశారని డాక్యుమెంట్లతో సహా కొంత మంది ఎంపీ ఈటల రాజేందర్ కు ఫిర్యాదు చేశారు. చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కూకట్ పల్లి ఎమ్మార్వో కార్యాలయ పరిధిలోని బాలానగర్ సమీపంలో IDPL కు చెందిన సర్వే నంబర్ 2010/4 భూమి లో కవిత భర్త అనిల్ , ఏవీ రెడ్డి అనే వ్యక్తులు కలిసి ఈ కబ్జా చేశారని ఈటలకు అందిన ఫిర్యాదులో ఉంది. ఈ ఏవీ రెడ్డి ముఖ్యమంత్రికి సన్నిహితుడని కూడా వారు ఆరోపించారు. ఓవర్ లాప్ భూ సర్వే నంబర్ల ఆధారంగా చేసుకొని తతంగం నడిపించారని స్థానికులు ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. ఈ భూమి విలువ రెండు వేల కోట్లు ఉంటుందని చెబుతున్నారు.కవిత భర్త అనిల్ పేరు మీదనే ఆ భూమి ఉంది. ఇప్పుడు అక్కడ భారీ నిర్మాణాలు చేస్తున్నారని , ఫ్లాట్స్ కట్టి అమ్మకాలు మొదలు పెట్టారని ..అసలు కవిత భర్త అనిల్ కు ఇక్కడ భూమి ఎలా వచ్చింది అన్నదానికి సమాధానం లేదని వారంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక భూబదిలీ జరిగిందని , దీంట్లో కవిత భర్త అనిల్ కుమార్ , ఏవీ రెడ్డి ప్రత్యక్షంగా ఉన్నారని వారు చెబుతున్నారు. 20 ఎకరాల భూమిని కాపాడాలని , ఆ ప్రభుత్వ భూముల్లో పాఠశాల , హాస్పిటల్ వంటి ప్రజోపయోగ నిర్మాణాలు జరిగేలా చూడాలని ఈటలను కోరారు. తాము అనేకసార్లు హైడ్రా కు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని వారు చెబుతున్నారు.దఈ ఆరోపణలు చిన్నవి కాదు. తెర వెనుక ఎవరూ లేకుండా.. వచ్చి ఫిర్యాదు చేయరు. తన నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న వ్యవహారం కాబట్టి.. సమాచారం ఉండటంతోనే ఈటల రాజేందర్ తన అనుచరులతో తనకే వినతి పత్రం ఇప్పించుకునేలా చేశారని భావిస్తున్నారు. ఈ ఆరోపణలు ప్రజల్లోకి వెళ్లడానికే ఆయనీ వ్యూహం పాటించి ఉంటారు. ఈ అంశంపై ముందు ముందు మరింత రాజకీయం జరిగే అవకాశం ఉంది.

## కూటమి కుట్రలను ప్రజలు అర్థం చేసుకుంటున్నారు



**విశాఖపట్నంఅక్టోబరు 26, ( వెలుతురు)**

వైయస్ జగన్కి మంచి పేరొస్తుందనే భయంతోనే అదానీ పేరు చెప్పకుం డా గూగుల్ డేటా సెంటర్ పేరుతో చివరి నిమిషం వరకు చంద్రబాబు, లోకేష్ మార్కెటింగ్ చేసుకున్నారని, వైయస్ జగన్ ప్రెస్మీట్ తర్వాత ప్రజలకున్న అనుమానాలన్నీ తొలగిపోయాయని అనకాపల్లి జిల్లా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ స్పష్టం చేశారు. విశాఖలోని పార్టీ సిటీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ వైయస్ జగన్ ప్రెస్మీట్ తర్వాత కూటమి కుట్రలను ప్రజలు అర్థం చేసుకున్నారని, ఉద్యోగాల కల్పనపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తుంటే దానికి సమాధానం చెప్పుకోలేక గూగుల్ డేటా సెంటర్ ని వైయస్ఆర్సీపీవ్యతిరేకించిందని ఎల్లో మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబుకి దమ్ముంటే గూగుల్ డేటా సెంటర్లో అదానీ భాగస్వామ్యం లేదని చెప్పగలరా అని అమర్నాథ్ డిమాండ్ చేశారు.

# గొడవలు లేకుండా ఉంటాయా కొండా కొత్త లాజిక్...

**హైదరాబాద్, అక్టోబరు 26, ( వెలుతురు)**

ఇటీవల కాలంలో తెలంగాణ రాష్ట్రంలో మంత్రుల మధ్య గొడవలు అనేవి సర్వ సాధారణంగా మారిపోయాయి. పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్, వివేక్ వెంకటస్వామి, దుద్దిల్ల శ్రీధర్ బాబు మధ్య ఇటీవల విభేదాలు చోటుచేసుకున్నాయి. ఒకరిద్దరు మంత్రులు అయితే బహిరంగంగానే విమర్శలు చేసుకున్నారు. చివరికి క్షమాపణలతో ఆ అంకం ముగిసిపోయింది. ఆ తర్వాత పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వర్సెస్ కొండా సురేఖ అన్నట్టుగా పరిస్థితి మారిపోయింది. మేడారం అభివృద్ధి పనుల కాంట్రాక్ట్ విషయంలో వీరిద్దరి మధ్య విభేదాలు ఏర్పడ్డాయని తెలుస్తోంది.కొండా సురేఖ ఓ ఎస్ డి సుమంత్ ను అరెస్ట్ చేయడానికి ఏకంగా తెలంగాణ పోలీసులు ఆమె ఇంటికి వెళ్తే.. సురేఖ కుమార్తె సుస్మిత అడ్డగించారు. అంతేకాదు ముఖ్యమంత్రి రేవంత్, ఇతర మంత్రులపై ఆమె తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ఒకానొక దశలో ఓ సిమెంట్ కంపెనీ వ్యవహారంలోనే ఇదంతా జరిగిందని.. సుమంత్ ను ఎలా అదుపులోకి తీసుకుంటారని సుస్మిత ప్రశ్నించింది. మంత్రుల మధ్య విభేదాలు ప్రతిపక్ష భారత రాష్ట్ర సమితికి ఆయుధంగా మారాయి. దీంతో తమ అనుకూల మీడియా, సోషల్ మీడియా ద్వారా భారత రాష్ట్ర సమితి విపరీతంగా నెగిటివ్ ప్రచారం చేసింది. దీనివల్ల అధికార కాంగ్రెస్ పార్టీకి ఇబ్బందికర వాతావరణ ఏర్పడింది. ఈ నేపథ్యంలోనే మీనాక్షి నటరాజన్ రంగంలోకి దిగారు. పరిస్థితిని సద్దుమణిగించారు.ఇప్పుడిక కొండా సురేఖ నేరుగా రంగంలోకి వచ్చి.. ముఖ్యమంత్రికి క్షమాపణ చెప్పారు. అంతేకాదు కుటుంబం అన్నాక గొడవలు ఉంటాయని ఆమె పేర్కొన్నారు. కుటుంబ సభ్యుల మధ్య విభేదాలు సర్వసాధారణమని.. దానిని భూతద్దంలో పెట్టి చూడాల్సిన అవసరం లేదని సురేఖ వివరించారు. ఈ పరిణామాన్ని గులాబీ పార్టీ మరో విధంగా ప్రచారం చేస్తోంది. బీసీ మంత్రితో రేవంత్ క్షమాపణ చెప్పించుకున్నారని.. బీసీలకు 42% రిజర్వేషన్లు ఇవ్వాలని చెబుతున్న ముఖ్యమంత్రి.. చివరికి



ఆ సామాజిక వర్గంతోనే తనకు క్షమాపణ చెప్పించుకుంటున్నారని ఉల్టా ప్రచారాన్ని మొదలుపెట్టింది. కేటీఆర్ పై చేసిన ఆరోపణలపై కొండా సురేఖను ఒక విధంగా విమర్శించిన ఆ పార్టీ.. ఇప్పుడు రేవంత్ రెడ్డికి క్షమాపణ చెప్పగానే మరో విధంగా మాట్లాడుతోంది. ఏది ఏమైనప్పటికీ మంత్రుల మధ్య విభేదాలను గులాబీ పార్టీ తనకు అనుకూలంగా మలచుకుంటున్నది.

### ఆ మంత్రులకు వార్నింగ్...

కేబినెట్ సమావేశంలో ఎజెండా చర్చ ముగిసిన వెంటనే సీఎం రేవంత్ అధికారులను సమావేశం నుంచి బయటకు పంపించారు. తర్వాత మంత్రులతో సుమారు గంటన్నరపాటు అంతర్గతంగా చర్చించారు. ఈ సమయంలో మంత్రుల మధ్య విభేదాలు, ఎక్సైజ్ శాఖ వివాదం, కొండా సురేఖ–ఓఎస్డీ వ్యవహారం, జూబ్లీహిల్స్ ఉపఎన్నిక వంటి అంశాలు ప్రధానంగా చర్చకు వచ్చాయని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయివాణిజ్య పన్నుల శాఖ ముఖ్యకార్యదర్శి రిజ్వీ స్వచ్ఛంద పదవీ విరమణ నిర్ణయం నేపథ్యంలో జరిగిన పరిణామాలపై కూడా చర్చ జరిగింది. ఈ అంశాన్ని బహిరంగంగా ప్రస్తావిస్తూ కుటుంబ సభ్యుల పేర్లు లాగడంపై ఒక మంత్రిపై సీఎం అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ సమయంలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ వివరణ ఇచ్చినట్లు తెలిసింది. ఇద్దరూ “తప్పు అర్థం వచ్చినందున తొందరపడ్డాం” అని చెప్పినట్లు సమాచారం.సీఎం హెచ్చరికల తర్వాతే కొండా సురేఖ రాత్రి జరిగిన మీడియాతో మాట్లాడారు. “నా కుమార్తె వ్యాఖ్యల వల్ల గౌరవ ముఖ్యమంత్రి గారికి బాధ కలిగితే క్షమించండి” అని తెలిపారు. ఇదే సంఘటనపై జూపల్లి కృష్ణారావు కూడా “రిజ్వీ వీఆర్ఎస్‌కి నేను పంపిన లేఖతో ఎలాంటి సంబంధం లేదు” అంటూ కేటీఆర్ ఆరోపణలను ఖండించారు. ఈ పరిణామాలతో కొంతకాలంగా కొనసాగుతున్న మంత్రుల మధ్య ఉద్రిక్తతలు కొంత సమసిపోయినట్లే. తదుపరి ఎన్నికల్లో పార్టీ విజయాన్ని లక్ష్యంగా పెట్టుకుని సీఎం రేవంత్ మంత్రులకు దిశానిర్దేశం చేశారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితాల ప్రభావం, బీసీ రిజర్వేషన్లపై కొనసాగుతున్న చట్టపరమైన అంశాలు చర్చించారు. రాబోయే పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల వ్యూహాన్ని సమష్టిగా రూపొందించాలని సీఎం సూచించినట్లు తెలిసింది.మొత్తంగా మంత్రుల వ్యవహార శైలిపై సీఎం రేవంత్ ఇచ్చిన కఠిన సందేశం ప్రభుత్వం అంతర్గత సమన్వయాన్ని పునరుద్ధరించేందుకు ప్రారంభమైన చర్యగా కనిపిస్తోంది. ఇటీవలి వివాదాలు, విభేదాలకు ముగింపు పలకడం ద్వారా రాజకీయ ఇమేజ్ కాపాడుకోవాలన్న వ్యూహం స్పష్టంగా కనిపిస్తోంది. తర్వాత జరిగే కేబినెట్ సమావేశమే ఈ మార్పుల ఫలితాలను ప్రతిబింబిస్తుంది.

# మూసారాంబాగ్ వంతెన కూల్చివేత పనులు షురూ

**హైదరాబాద్ అక్టోబరు 26, ( వెలుతురు)**

సుమారు 40 ఏళ్లుగా హైదరాబాద్ నగర ప్రజలకు సేవలు అందించిన పాత మూసారాంబాగ్ వంతెన కూల్చివేత పనులు ప్రారంభమయ్యాయి. మూసీ నదికి వచ్చిన భారీ వరదల కారణంగా ఈ వంతెన ప్రమాదకరంగా మారినట్లు జీహెచ్ఎంసీ అధికారులు నిర్ణయించారు. అంబర్‌పేట , దిల్‌సుఖ్‌నగర్‌లను కలిపే ఈ వారధి ఇక కనిపించదనే భావోద్వేగం స్థానికుల్లో వ్యక్తమైంది. పాత వంతెన స్థానంలో నూతన హై లెవల్ వంతెన నిర్మాణం వచ్చే ఏడాది మార్చిలోపు పూర్తి చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు.ఏళ్ళ తరబడి తమ నిత్య జీవితంలో భాగమైన ఒక నిర్మాణం కళ్లెదుటే కూలిపోవడం స్థానిక ప్రజలకు తీవ్ర భావోద్వేగాన్ని కలిగిస్తుంది. హైదరాబాద్ నగరంలో దాదాపు నాలుగు దశాబ్దాల(40 ఏళ్లు) పాటు రెండు ప్రాంతాల మధ్య వారధిగా ఉన్న పాత మూసారాంబాగ్ వంతెన విషయంలో ఇదే జరిగింది. అది కేవలం వంతెన మాత్రమే కాదు.. అనేక జ్ఞాపకాలకు, అనేక ప్రయాణాలకు సాక్షిగా నిలిచిన చరిత్ర. ఇక ఆ పాత వంతెన కనపించదనే ఆలోచన స్థానికులను కలవరపరిచింది. అంతే కాకుండా.. కొంత మంది బ్రిడ్జి కూల్చివేత పనులను ఆపాలని.. కొత్త బ్రిడ్జి నిర్మాణం పూర్తయిన తర్వాతనే కూల్చివేయాలంటూ ప్రభుత్వాన్ని కోరుతున్నారు.హైదరాబాద్ మహానగరానికి ఎన్నో సంవత్సరాలుగా సేవలు అందించిన పాత మూసారాంబాగ్



వంతెనను ప్రమాదకరంగా మారిన నేపథ్యంలో కూల్చివేసేందుకు అధికారులు నిర్ణయించారు. అంబర్‌పేట, దిల్‌సుఖ్‌నగర్ ప్రాంతాలను కలుపుతూ మూసీ నదిపై నిర్మించిన ఈ వంతెన కూల్చివేత పనులు బుధవారం ఉదయం ప్రారంభమయ్యాయి.గతంలో నగరంలో భారీ వర్షాలు కురిసిన ప్రతిసారీ మూసీ నది ఉప్పొంగి, ఈ పాత వంతెన మునిగిపోయేది. ప్రయాణాలకు తీవ్ర అంతరాయం ఏర్పడేది. ఇటీవల వచ్చిన భారీ వరదల కారణంగా వంతెన కోతకు గురైంది. సుమారు 40 ఏళ్లుగా నగర ప్రజలకు సేవలు అందించిన ఈ వంతెన, నిరంతర వరదల వల్ల తీవ్రంగా దెబ్బతిన్నట్లు నిపుణులు పరిశీలించిన తర్వాత ప్రభుత్వానికి నివేదించారు. వాహనాల రాకపోకలకు వంతెన సురక్షితం కాదని జీహెచ్ఎంసీ ఇంజినీరింగ్ అధికారులు తేల్చడంతో.. కూల్చివేత అనివార్యమైంది.పాత వంతెన కూల్చివేతతో.. ఆ స్థానంలో నిర్మిస్తున్న కొత్త హై లెవెల్ వంతెన పనులను వేగవంతం చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. వచ్చే ఏడాది మార్చి లేదా జూన్ నాటికి కొత్త వంతెన నిర్మాణం పూర్తి చేయాలని అధికారులకు కమిషనర్ ఆర్.వి. కర్ణన్ ఆదేశాలు జారీ చేశారు. కొత్త వంతెన వరదలు వచ్చినప్పటికీ వాహనదారులకు ఇబ్బందులు లేకుండా ఉపయోగపడుతుంది. ఈ నిర్మాణ పనులు పూర్తయ్యేంత వరకు వాహనాల రాకపోకలను పూర్తిగా నిలిపివేసి .. అంబర్‌పేట నుంచి దిల్‌సుఖ్‌నగర్ వైపు వెళ్లే వాహనదారులు ప్రత్యామ్నాయంగా గోల్నాక వంతెనపై నుంచి ప్రయాణించాలని అధికారులు సూచించారు.

## రైతన్నలపై దెబ్బ మీద దెబ్బ

**మహబూబ్ నగర్, అక్టోబరు 26, ( వెలుతురు)**

రైతన్నలపై దెబ్బ మీద దెబ్బ పడింది. ఆరుగాలం కష్టించి పండించుకున్న పంటను ఆరబోసుకుందామంటే వరుణుడు ఆగ్రయించాడు. వాతావరణ మార్పుల వల్ల కురిసిన వర్షాలకు రోడ్లపై ఆర పోసుకున్న ధాన్యం తడిసి ముద్దయింది. కోత కోయని వరి పంట నేలవైపులు చూస్తోంది. పెట్టుబడి పెట్టి, నిత్యం పంటనే జీవనాధారంగా భావించిన రైతన్నకు నష్టమే ఏర్పడింది. వచ్చిన దిగుబడులను ఆరబోసుకొని అమ్ముకుందామంటే వర్షం దెబ్బ కొట్టింది.ఆరబోసుకున్న దాని వర్షం నీటితో తడిసిపోయి మొలకెత్తగా, కోతుకో లేని వరి పంటలు వర్షం దాటికి నేల చూపులు చూస్తున్నాయి. వర్షం ప్రభావంగా జిల్లా వ్యాప్తంగా దీపావళి రోజు కురిసిన వర్షాలకు అంతటా పండుగ సంబరాలు జరుపుకుంటుంటే, అన్నదాతలు మాత్రం లబో దిబో అంటున్నారు. కాపాడుకున్న వరి



ధాన్యాన్ని ఆరబోసుకొని అమ్ముకుందామంటే అకాల వర్షాలు తమను నిండా ముంచాయని రైతులు వాపోతున్నారు. కోత కోసిన వరి ధాన్యాన్ని రోడ్ల కి ఇరువైపులా ఆరబెట్టినప్పటికీ అకస్మాత్తుగా కురిసిన వర్షాలు కర్షకులను కంట నీరు పెట్టించాయి.అక్టోబర్ మాసంలో కోత కోసిన వరి ధాన్యాన్ని ఆరబెట్టుకుని ధాన్యపు కొనుగోలు కేంద్రాలకు సిద్ధమవుతున్న రైతాంగం పట్ల ప్రభుత్వానికి ఎంత మాత్రం పట్టింపు లేదని రైతుల ఆరోపిస్తున్నారు. ఆరబెట్టిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించినట్లయితే వచ్చిన దిగుబడులకు అందే పైకం సరిపోతుందని ఆలోచనలో రైతులు ఉన్నారు. కానీ సర్కారు ఆలస్యంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు రెడీ అవుతున్న తరుణంలోనే అకాల వర్షాలు రైతులు ఆర్థికంగా ఇబ్బంది పెట్టి స్థితికి తీసుకొచ్చాయి. చాలా చోట్ల వరి పంటను కోయలేని పరిస్థితి ఏర్పడింది. ఇటు కోసిన వరి పంటను వానలు తడిసి ముద్ద చేయగా, కోయని పంటపై కురిసిన వర్షాలు తీవ్ర ప్రభావాన్ని చూపాయి. అధికారుల నిర్లక్ష్యమో, పాలకుల లక్ష్యము కాని రైతులు మాత్రం నిండా మనుగుతున్నారు.

## ఏపీలో హైడ్రా తరహా సంస్థ

**గుంటూరు, అక్టోబరు 26, ( వెలుతురు)**

ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌తో హైడ్రా కమిషనర్ రంగనాథ్ మంగళగిరిలో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. సుమారు రెండు గంటలపాటు జరిగిన ఈ చర్చల్లో.. ప్రధానంగా అనధికార నిర్మాణాల కూల్చివేతలు, జలవనరుల పరిరక్షణ లక్ష్యంగా పనిచేసే ‘హైడ్రా’( కార్యాచరణ, దాని విజయావకాశాలపై దృష్టి సారించినట్లుగా తెలుస్తోంది. హైదరాబాద్ నగర అభివృద్ధిలో హైడ్రా తీసుకున్న నిర్ణయాత్మక చర్యలు ఒకప్పుడు పెద్ద చర్చకు దారితీశాయి. హైడ్రా ఏర్పాటు అయిన తొలినాళ్లలో.. ఐపీఎస్ రంగనాథ్ నేతృత్వంలో బడాబాబుల ఫామ్‌హౌస్‌లను కూలగొట్టి, చెరువులను, కుంటలను కాపాడిన విధానానికి మంచి ప్రజాదరణ లభించింది. ఆ సమయంలోనే పవన్ కల్యాణ్ కూడా ఏపీలోనూ హైడ్రా తరహా కఠిన వ్యవస్థ ఉండాలనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారుఅయితే.. ఆ తర్వాత అమీన్‌పూర్‌లో జరిగిన కూల్చివేతల సందర్భంగా.. పేదల ఇళ్లపైకి వెళ్తున్నారనే ప్రచారం జరగడంతో.. హైడ్రాకు వచ్చిన సానుకూల ఇమేజ్ కాస్త ప్రతికూలమైంది. ఈ విమర్శలతో హైడ్రా తన దూకుడును తగ్గించుకుంది. ఇటీవలి కాలంలో ప్రభుత్వ స్థలాలను కబ్జాదారుల నుంచి



కాపాడి.. ఫెన్సింగ్ వేయడం, బతుకమ్మ కుంటకు పూర్వస్థితి తీసుకురావడం వంటి పనులు తిరిగి మంచి పేరు తెచ్చిపెట్టాయి. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా రంగనాథ్‌ను ఆహ్వానించి మరీ ఈ చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. ఇది ఆంధ్రప్రదేశ్ నగర పాలనలో సరికొత్త సంస్కరణల ఆవశ్యకతను చెబుతోందిహైడ్రా సాధించిన లక్ష్యాలు, కార్యవిధానాలు, ఏపీలో నగర, పట్టణ ప్రాంతాల్లోని సమస్యల పరిష్కారానికి హైడ్రా పద్ధతులను ఎలా ఉపయోగించుకోవచ్చనే అంశాలపై వారిద్దరూ సమగ్రంగా చర్చించినట్లు తెలుస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో అనధికార నిర్మాణాలు, ప్రభుత్వ భూముల కబ్జా, ముఖ్యంగా తీర ప్రాంతాల్లోని జల వనరుల ఆక్రమణ వంటి సమస్యలు ఎక్కువగా ఉన్నాయి. ఈ సమస్యలను నిష్పక్షపాతంగా పరిష్కరించడానికి తెలంగాణ అనుభవం ఏపీకి ఉపయోగపడుతుందని పవన్ కల్యాణ్ భావిస్తున్నట్లు జనసేన వర్గాలు తెలిపాయి.హైడ్రా కేవలం కూల్చివేతలకు మాత్రమే కాకుండా.. పట్టణ మౌలిక సదుపాయాల ప్రణాళిక, మెరుగైన పర్యవేక్షణ కోసం ఏర్పడిన వ్యవస్థ కావడంతో.. విశాఖపట్నం, విజయవాడ వంటి నగరాల భవిష్యత్తు అభివృద్ధికి ఈ అనుభవాన్ని ఉపయోగించుకోవాలని పవన్ కల్యాణ్ ఆసక్తి చూపించినట్లు తెలుస్తోంది. ఏదేమైనా హైడ్రా లాంటి వ్యవస్థ ప్రతీ రాష్ట్రంలో ఉండాలని సగటు మానవుడు కోరుకుంటారు. ఏపీలో ఇలాంటి వ్యవస్థ ఏర్పాటైతే కబ్జాలు తగ్గి.. ప్రభుత్వ స్థలాలు పూర్తిగా రక్షించబడతాయి.

# సల్మాన్ ఖాన్‌ను పాక్ టెర్రరిస్ట్‌గా ప్రకటించిందా? వాస్తవం ఇదే!

- పాక్ టెర్రరిస్ట్ జాబితాలో సల్మాన్ ఖాన్ పేరు చేర్చారన్న వార్తలు
- బలూచిస్థాన్‌పై సల్మాన్ చేసిన వ్యాఖ్యలే కారణమంటూ ప్రచారం
- ఇది పూర్తిగా అవాస్తవమని స్పష్టం చేసిన పాకిస్థాన్ ప్రభుత్వం
- ఉగ్రవాదుల జాబితాలో సల్మాన్ పేరు లేదని అధికారిక వెల్లడి
- సంచలనం కోసమే తప్పుడు కథనాలు సృష్టించారని ఆరోపణ
- సౌదీ అరేబియాలో జరిగిన ఓ కార్యక్రమంలో సల్మాన్ వ్యాఖ్యలు



**ఢిల్లీ, అక్టోబరు 26, ( వెలుతురు)**

బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్‌ను పాకిస్థాన్ ప్రభుత్వం టెర్రరిస్ట్‌గా ప్రకటించిందంటూ ఆదివారం పలు మీడియా సంస్థల్లో వచ్చిన వార్తలు తీవ్ర కలకలం రేపాయి. బలూచిస్థాన్‌పై ఆయన చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో ఈ చర్య తీసుకున్నారని, దేశ యాంటీ-టెర్రరిజం చట్టంలోని 'ఫోర్త్ షెడ్యూల్'లో ఆయన పేరు చేర్చారని ప్రచారం జరిగింది. అయితే, ఈ వార్తల్లో ఎలాంటి నిజం లేదని పాకిస్థాన్ ప్రభుత్వమే స్వయంగా స్పష్టం చేసింది. ఇది పూర్తిగా నిరాధారమైన, తప్పుడు ప్రచారం అని తేలిపోయింది. పాకిస్థాన్ సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ఈ వార్తలను తీవ్రంగా ఖండించింది. తమ అధికారిక ఎక్స్ (X) ఖాతా ద్వారా ఈ విషయంపై ఫ్యాక్ట్ చెక్ వివరాలను విడుదల చేసింది. సల్మాన్ ఖాన్‌ను టెర్రరిస్ట్‌గా ప్రకటించారన్న వార్త అవాస్తవమని, సంచలనం కోసమే ఇలాంటి తప్పుడు కథనాలను ప్రచారం చేస్తున్నారని పేర్కొంది. పాకిస్థాన్ జాతీయ కౌంటర్ టెర్రరిజం అథారిటీ (NCTA) విడుదల చేసే నిషేధిత వ్యక్తుల జాబితాలో గానీ, హోం మంత్రిత్వ శాఖ గెజిట్‌లో గానీ సల్మాన్ ఖాన్ పేరు ఎక్కడా నమోదు కాలేదని స్పష్టమైంది. అసలేం జరిగింది? ఇటీవల సౌదీ అరేబియాలోని రియాద్‌లో 'జాయ్ ఫోరమ్ 2025' అనే కార్యక్రమం జరిగింది. ఈ వేడుకకు సల్మాన్ ఖాన్‌తో పాటు షారుఖ్ ఖాన్, ఆమిర్ ఖాన్ కూడా హాజరయ్యారు. అక్కడ మధ్యప్రాచ్యంలో భారత సినిమాల ప్రభావం గురించి సల్మాన్ మాట్లాడుతూ.. "ఇక్కడ చాలా దేశాల వారు పనిచేస్తున్నారు. బలూచిస్థాన్ నుంచి వచ్చిన వారు ఉన్నారు, అఫ్ఘానిస్థాన్ నుంచి వచ్చిన వారు ఉన్నారు, పాకిస్థాన్ నుంచి వచ్చిన వారు ఉన్నారు.. అందరూ ఇక్కడ పనిచేస్తున్నారు" అని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యల్లో ఆయన పాకిస్థాన్, బలూచిస్థాన్‌లను వేర్వేరుగా ప్రస్తావించడమే ఈ తప్పుడు ప్రచారానికి కారణమైంది.

ఏమిటీ 'ఫోర్త్ షెడ్యూల్'?

పాకిస్థాన్ యాంటీ-టెర్రరిజం యాక్ట్ (1997) ప్రకారం, 'ఫోర్త్ షెడ్యూల్' అనేది ఉగ్రవాద కార్యకలాపాలతో సంబంధాలు ఉన్నాయని అనుమానించే వ్యక్తుల జాబితా. ఈ జాబితాలో చేర్చిన వారిపై కఠిన నిఘా ఉంటుంది, వారి ప్రయాణాలపై ఆంక్షలు విధిస్తారు. చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం కూడా ఉంటుంది. ఇంతటి తీవ్రమైన జాబితాలో సల్మాన్ పేరు చేర్చారంటూ వచ్చిన వార్తలు ఒక్కసారిగా సంచలనంగా మారాయి.

# తెలంగాణలో నవంబరు 3 నుంచి ప్రైవేట్ కళాశాలల బంద్!

- ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై ప్రైవేట్ కాలేజీల ఆందోళన
- నవంబర్ 3 నుంచి నిరవధిక బంద్‌కు పిలుపునిచ్చిన సమాఖ్య
- ప్రభుత్వం నుంచి రూ. 900 కోట్లు రావాల్సి ఉందని వెల్లడి
- నవంబర్ 1 లోగా బకాయిలు చెల్లించాలని ప్రభుత్వానికి డెడ్‌లైన్
- మంత్రులు పట్టించుకోవడం లేదన్న సమాఖ్య ఛైర్మన్ రమేశ్ బాబు
- బకాయిలు చెల్లించకుంటే ఆందోళన ఉద్ధృతం చేస్తామని హెచ్చరిక

**హైదరాబాద్ అక్టోబరు 26, ( వెలుతురు)**

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణలోని ప్రైవేట్ విద్యాసంస్థలు ఆందోళన బాట పట్టాయి. ప్రభుత్వం నుంచి రావాల్సిన రూ. 900 కోట్ల బకాయిలను నవంబర్ 1వ తేదీలోగా చెల్లించకపోతే, నవంబర్ 3 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఇంజినీరింగ్, ఇతర వృత్తి విద్యా కళాశాలలను నిరవధికంగా మూసివేస్తామని తెలంగాణ ఉన్నత విద్యా సంస్థల సమాఖ్య (TFHEI) స్పష్టం చేసింది. ఈ మేరకు సమాఖ్య ఛైర్మన్ ఎన్. రమేశ్ బాబు ఆదివారం హైదరాబాద్‌లో మీడియాకు వివరాలు వెల్లడించారు. ప్రభుత్వం తమకు మొత్తం రూ. 1200 కోట్ల ఫీజు బకాయిలు ఉండగా, ఇప్పటివరకు కేవలం రూ. 300 కోట్లు మాత్రమే విడుదల చేసిందని రమేశ్ బాబు తెలిపారు. మిగిలిన రూ. 900 కోట్లను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. "ప్రభుత్వం నుంచి మాకు ఎలాంటి సహకారం అందడం లేదు. మంత్రులు కూడా మా సమస్యలను పట్టించుకోవడం లేదు" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బకాయిలు చెల్లించకపోతే కాలేజీలను నడపడం కష్టమని, వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తమ ఆందోళనను మరింత ఉద్ధృతం చేస్తామని రమేశ్ బాబు హెచ్చరించారు. ప్రభుత్వ వైఖరిలో మార్పు రాకపోతే నవంబర్ 10వ తేదీన సుమారు 2 లక్షల మందితో భారీ సమావేశం నిర్వహిస్తామని ప్రకటించారు. విచారణల పేరుతో ప్రభుత్వం తమను భయపెట్టాలని చూస్తోందని, పోలీసులను పంపితే ఒక్కరిని కూడా కాలేజీ ప్రాంగణంలోకి అనుమతించబోమని ఆయన తేల్చిచెప్పారు.

## మొంథా తుపాను ఎఫెక్ట్: నిర్మలా సీతారామన్ ఏపీ పర్యటన వాయిదా

**హైదరాబాద్ అక్టోబరు 26, ( వెలుతురు)**

ఆంధ్రప్రదేశ్‌పై 'మొంథా' తుపాను ప్రభావం చూపే అవకాశం ఉందన్న హెచ్చరికల నేపథ్యంలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ రాష్ట్ర పర్యటన వాయిదా పడింది. ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం, ఆమె ఈ నెల 28న రాజధాని అమరావతిలో పర్యటించాల్సి ఉంది.ఐబంగాళాఖాతంలో కొనసాగుతున్న తీవ్ర వాయుగుండం తుపానుగా బలపడి, ఈ నెల 28వ తేదీన ఉత్తర కోస్తాంధ్రలో తీరం దాటుతుందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ఈ తుపాను ప్రభావంతో శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకు పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని, అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ అయ్యాయి. ఈ నేపథ్యంలోనే కేంద్రమంత్రి పర్యటన వాయిదా వేశారు. నిర్మలా సీతారామన్ అమరావతిలో ఒకే రోజున 12 జాతీయ బ్యాంకుల ప్రాంతీయ ప్రధాన కార్యాలయాలకు శంకుస్థాపన చేయాల్సి ఉంది. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు కూడా పూర్తయ్యాయి. అయితే, తాజా వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఈ కార్యక్రమాన్ని వాయిదా వేయడమే సరైనదని భావించారు. త్వరలోనే పర్యటనకు సంబంధించిన కొత్త తేదీని ఖరారు చేసే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి.

# దొంగలతో పోరాడిన డీసీపీ చైతన్య ధైర్యం అమోఘం

చాదర్‌ఘాట్‌లో సెల్‌ఫోన్ దొంగలను పట్టుకునే ప్రయత్నంలో గాయపడిన డీసీపీ చైతన్యకుమార్‌ను, ఆయన గన్‌మ్యాన్‌ను తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి పరామర్శించారు. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్‌తో కలిసి సోమాజిగూడలోని యశోదా ఆసుపత్రికి వెళ్లిన ఆయన, చికిత్స పొందుతున్న డీసీపీ ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం డీసీపీ చైతన్యకుమార్‌తో మాట్లాడారు. ఆసుపత్రి వద్ద మీడియాతో మాట్లాడిన డీజీపీ శివధర్‌రెడ్డి, డీసీపీ చైతన్యకుమార్ ఆరోగ్యం నిలకడగా ఉందని, మెరుగుపడుతోందని తెలిపారు. "సోమవారం ఆయన్ను డిశ్చార్జ్ చేసే అవకాశం ఉంది. డీసీపీ చైతన్యకుమార్ ఒక ఆదర్శవంతమైన అధికారి. విధి నిర్వహణలో భాగంగా ఆయన చూపిన చొరవ, ధైర్యసాహసాలు ప్రశంసనీయం. దొంగ చేతిలో కత్తి ఉందని తెలిసినా వెనకడుగు వేయకుండా అతడిని పట్టుకునేందుకు ప్రయత్నించారు. ఆయనతో పాటు గన్‌మ్యాన్ కూడా అంతే ధైర్యాన్ని ప్రదర్శించారు. పోలీస్ శాఖ తరపున వారిద్దరినీ అభినందిస్తున్నాం" అని డీజీపీ పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని చాదర్‌ఘాట్ ప్రాంతంలో సెల్‌ఫోన్ దొంగతనాలకు పాల్పడుతున్న ఒమర్ అన్సారీ అనే వ్యక్తిని పట్టుకోవడానికి డీసీపీ చైతన్యకుమార్ స్వయంగా రంగంలోకి దిగారు. ఈ క్రమంలో నిందితుడు కత్తితో డీసీపీపై దాడికి యత్నించాడు. ఆత్మరక్షణ కోసం డీసీపీ కాల్పులు జరపగా, నిందితుడు గాయపడ్డాడు. ఈ ఘటనలో డీసీపీతో పాటు ఆయన గన్‌మ్యాన్‌కు కూడా స్వల్ప గాయాలయ్యాయి. గాయపడిన దొంగ ఒమర్ అన్సారీకి కూడా ఆసుపత్రిలో శస్త్రచికిత్స జరిగిందని, ప్రస్తుతం అతను కోలుకుంటున్నాడని డీజీపీ తెలిపారు. చైతన్యకుమార్ వంటి అధికారుల వల్లే సమాజంలో భద్రతాభావం పెరుగుతుందని, వారి చర్యలు పోలీస్ బలగాలకు స్ఫూర్తినిస్తాయని శివధర్‌రెడ్డి అభిప్రాయపడ్డారు.

# నక్సల్ ఉద్యమానికి మరో ఎదురుదెబ్బ... లొంగిపోయిన 21 మంది మావోయిస్టులు

- దేశంలో మావోయిజం అంతం అవుతోందన్న ప్రధాని మోదీ
- అదే రోజు ఛత్తీస్‌గఢ్‌లో లొంగిపోయిన 21 మంది మావోయిస్టులు
- లొంగిపోయిన వారిలో కీలక డివిజన్ కమిటీ సభ్యులు
- ఏకే-47 సహా 18 అత్యాధునిక ఆయుధాల అప్పగింత
- ప్రభుత్వ 'పూనా మర్గం' పునరావాస విధానం సత్ఫలితాలు
- 2026 నాటికి నక్సల్ రహిత రాష్ట్రమే లక్ష్యమన్న సీఎం

**ఢిల్లీ, అక్టోబరు 26, ( వెలుతురు)**

దేశంలో మావోయిజం ముగింపు దశకు చేరుకుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'మన్ కీ బాత్' 127వ ఎపిసోడ్‌లో వ్యాఖ్యానించిన రోజే, ఛత్తీస్‌గఢ్‌లో ఒక కీలక పరిణామం చోటుచేసుకుంది. కంకేర్ జిల్లాలోని అంతాగఢ్‌లో 21 మంది కీలక మావోయిస్టులు ఆదివారం పోలీసుల ఎదుట లొంగిపోయారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'పూనా మర్గం' పునరావాస విధానం సత్ఫలితాలు ఇస్తుండటంతో ఈ లొంగుబాట్లు పెరుగుతున్నాయి. లొంగిపోయిన వారిలో నలుగురు డివిజన్ వైస్ కమిటీ సభ్యులు (డీవీసీఎం), తొమ్మిది మంది ఏరియా కమిటీ సభ్యులు (ఏసీఎం), ఎనిమిది మంది పార్టీ సభ్యులు ఉన్నారు. వీరిలో 13 మంది మహిళలు ఉండటం గమనార్హం. కేశ్‌కల్ డివిజన్‌లో కీలకమైన డివిజన్ కమిటీ కార్యదర్శి ముఖేష్ కూడా లొంగిపోయిన వారిలో ఉన్నారు. వీరంతా ఏళ్లుగా అంతాగఢ్ ప్రాంతంలో హింసాత్మక ఘటనలకు పాల్పడుతూ క్రియాశీలంగా ఉన్నారు. ఆదివారం ఉదయం బ్రెబెడ గ్రామం నుంచి పోలీసుల బృందం వీరిని స్థానిక క్యాంపునకు తీసుకొచ్చింది. వీరు తమ వెంట ఏకే-47 రైఫిళ్లు మూడు, సెల్ఫ్-లోడింగ్ రైఫిల్స్ (ఎస్ఎల్ఆర్) నాలుగు, రెండు ఇన్సాస్ రైఫిల్స్, ఆరు .303 రైఫిల్స్‌తో పాటు మొత్తం 18 అత్యాధునిక ఆయుధాలను పోలీసులకు అప్పగించారు. వీటి విలువ బ్లాక్ మార్కెట్‌లో రూ. 10 లక్షలకు పైగా ఉంటుందని అధికారులు అంచనా వేశారు. సరిగ్గా ఒకరోజు ముందే కమ్మేడా క్యాంపులో 50 మంది నక్సలైట్లు లొంగిపోవడం గమనార్హం. ఈ పరిణామంపై రాష్ట్ర ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయ్ 'ఎక్స్' వేదికగా స్పందించారు. ""పూనా మర్గం - పునరుజ్జీవనానికి పునరావాసం' కార్యక్రమం బస్తర్‌లో మావోయిస్టుల ప్రజా వ్యతిరేక సిద్ధాంతాన్ని కూల్చివేసి, శాంతి, అభివృద్ధికి కొత్త శకాన్ని ప్రారంభించింది. మావోయిస్టుల తప్పుడు వాగ్దానాలతో దారితప్పిన యువత ఇప్పుడు అభివృద్ధి బాట పడుతున్నారు. తుపాకులు వీడి అభివృద్ధి వైపు రావడం గొప్ప మార్పు" అని ఆయన పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ దార్శనికత, కేంద్ర హోంమంత్రి అమిత్ షా వ్యూహాత్మక మార్గదర్శకత్వంతోనే ఈ మార్పు సాధ్యమైందని సీఎం తెలిపారు. బస్తర్ ప్రజల్లో ప్రభుత్వంపై విశ్వాసం పెరిగిందని, మావోయిస్టుల ప్రభావం బలహీనపడిందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల 'డబుల్ ఇంజిన్' కృషితో 2026 మార్చి 31 నాటికి దేశాన్ని నక్సల్ రహితంగా మార్చేందుకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. ఛత్తీస్‌గఢ్ పోలీసుల గణాంకాల ప్రకారం, ఈ ఏడాది జనవరి 2025 నుంచి ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 1,200 మందికి పైగా మావోయిస్టులు లొంగిపోయారు. 900కు పైగా ఆయుధాలను అప్పగించారు. మావోయిస్టు సిద్ధాంతాలపై విరక్తి, పెరిగిన భద్రతా బలగాల పట్టు కారణంగానే లొంగుబాట్లు పెరిగాయని అధికారులు విశ్లేషిస్తున్నారు. లొంగిపోయిన వారికి వైద్య పరీక్షలు నిర్వహించి, వృత్తి శిక్షణ ఇచ్చి పునరావాసం కల్పించే ప్రక్రియను ప్రభుత్వం ప్రారంభించింది.



వెలుతురు
VELTHURU
వెలుతురు TV
NEWS
విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారధ్యంలో
తెలంగాణ నుండి వెలబడుతూ
అతి తక్కువ కాలంలోనే ప్రజాదరణ పొందిన
ఏకైక పత్రిక వెలుతురు దినపత్రిక
మరియు వెలుతురు టీవీ.
తెలంగాణ రాష్ట్రంలో ఆసక్తిగల అభ్యర్థుల నుండి దరఖాస్తులు
కోరుతోంది అనుభవజ్ఞాలకు ప్రాధాన్యం అలాగే నూతన అభ్యర్థులకు
అవకాశం కల్పించబడును.
1. జిల్లా స్టాఫ్ రిపోర్టర్స్
2. ఆర్.సీ ఇన్చార్జులు
3. మండల రిపోర్టర్స్
4. క్రైమ్ రిపోర్టర్స్
దయచేసి టైం పాస్ కోసం ఫోన్ చేయవద్దు.
ఇది ఉద్యోగం కాదు,
ఎలాంటి జీతభత్యాలు ఇవ్వబడవు
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్:
8639840328

